REGD. No. H 18

విడిప్రతి 0-25 పై.

29-9-67 శుక్రవారం


EMPIRE * EMPIRE— — —
— — — — — —
— — — — — —
For better listening run for
EMPIRE RADIOS
REDDY & REDDY
NELLORE.
Phone: 666.
— — — — — —
— — — — — —

జనోద్ధరణ

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 39 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 39

29-9-67 శుక్రవారంనుండి
నెల్లూరు లీలామహల్‌లో
ఆపరేషన్
డబల్ క్రాస్
అపరాధ పరిశోధక చిత్రం
స్పెషల్ ప్రైడర్స్: International Circus.



ఏ. సి. కి అజానుబాహుత్వం ఒక ఆకర్షణైతే, ఆంధ్రరాజకీయాలలో వారి విశిష్ట వ్యక్తిత్వం మరో ఆకర్షణ. రాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్‌తో ఏ. సి.



జంకూ గొంకూ ఏ. సి. కి ఆరామఠదూరాన వుంటాయి. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఏవో కాగితాల్లో సంతకం పెడుతుంటే, ఎంత చనువుగా దొరవగా వంగి చూస్తున్నాడో చూడండి, ఏ. సి.!

మునిసిపల్ పౌరుల తీర్పు

నెల్లూరులో ఆనంవారికే పట్టాభిషేకం!

నెల్లూరుపౌరులు మునిసిపాలిటీకి అనం వారి వారసత్వాన్ని మరోసారి దృవపర దారు; వారికి అనుకూలంగా స్పష్టమైన తీర్పుయిచ్చారు. ఎన్నికల ఫలితాలు వరిశీలకులకు ఆశ్చర్యాన్ని కల్గించడమే కాదు; అనంవారి వర్గీయులకు (ఈవర్గానికి సింహపురి సేవానమితి అని నామకరణం చేసుకున్నారు) అనూహితమైన బలాన్ని; వారి ప్రత్యర్థులకు అశనిపాతంవంటి అవ జయాలను చేకూర్చాయి. అనూహితమని ఎందుకంటున్నామంటే అనంవారు తమకు 20 సీట్లు రాగలవని ఆశించారు; ఇప్పుడు 23 వచ్చాయి. వ్రంటువాళ్లూ తమకు 20 స్థానాలకు తక్కువలేకుండా రాగలవని అంచనావేసుకున్నారు; వదకొండు మాత్రమేవచ్చాయి; అందుకే ఈఫలితం వారికి అశనిపాతం అంటున్నాము. ఒక్క స్వతంత్రుడు వచ్చాడు-8 వ వార్డునుండి శ్రీ జ్ఞానప్రకాశం. అంటే నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్‌లో ఈనాటి వర్గాల బలాబలాలిది. అనంవారివర్గం 23; వ్రంటు 11; స్వతంత్రుడు ఒకడు. 21 వ వార్డు రిజర్వుడుస్థానం అభ్యర్థి కె. చెంచయ్య ఎన్నికలముందు అకస్మాత్తుగా మరణించడంవల్ల, అస్థానానికి ఎలక్షన్ నిల్చి పోయింది. అంటే ఇవ్వాడు కౌన్సిల్ సభ్యులసంఖ్య 35 నన్నమాట.

ఎలక్షన్ ఫలితాలను 'పోస్టుమార్టమ్' చేస్తే వచ్చేదేమివుండదు. అనలు నెల్లూరు

—కొరవ 6 వ పేజీలో

అరుణ విజన్స్
నైవేలి లిగ్నయిట్ కార్పొరేషన్ లిమిటెడ్‌వారి
అమ్మకపు ఏజంట్లు
320 రాళ్లపల్లి రామసుబ్బయ్యవీధి — నెల్లూరు.
ప్రారంభోత్సవం
ఈ సంస్థ ప్రారంభోత్సవం 2-10-67 తేది సా. 4 గంటలకు
గాంధీజీ జయంతినాడు, పురమందిరమున
నైవేలి, ఎక్. ఎల్. సి. లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజరు
శ్రీ సి. రామచందర్ ఐ. ఏ. ఎస్.
గారిచే జరుపబడును,
శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు
అధ్యక్షతవహింతురు.
విశిష్ట అతిథులు శ్రీ అన్నదాత మాధవరావుగారు
విచ్చేయగలరు.
మీరందరూ విచ్చేయవలసిందిగా ప్రార్థన.
హోటళ్ళు, సంసారాలు, కాంటీన్‌ల వంటకు యెత్తినది.
పొదుపుకు, శ్రేష్ఠతకు ఎన్నదగినది "లికో" బొగ్గు

Form No. 155 (See Rule 329)

Members Voluntary Winding up.

Name of company: Civil Supplies Corporation Ltd.
—(in Liquidation)

Notice Convening
FINAL MEETING

Notice is hereby given in persuant to Sec. 479 of Companies Act. 1956 that a general meeting of the members of the above named company will be held at the registered office of the company at Pamur, Nellore District on the 6th day of Nov. 1967 at 10 a. m. for the purpose of having an account laid before them showing the manner in which the winding up has been conducted and the property of the company disposed of and of hearing any explanation that may be given by the liquidator and also of determining by a special resolution of the company the manner in which the books, accounts and documents of the company and of the liquidator shall be disposed of.

And further to authorise the liquidator to retain under his acontrol bout Rs. 80 being the essential estimated probable expenditure required after the final meeting is held.

—V. S. NARAYANA RAO,
Liquidator. 27—9—67.

బాపట్ల డి॥ ము॥ కోర్టులో

S. C. 528 of 66 E. P. 36 of 67

యెట్ట నాగిరెడ్డి —వాది.

తుమ్మా దిరమ్మ —ప్రతివాది.

గుంటూరు డి॥ బాపట్ల నబు డి॥ లో చేరిన కర్లపాలెం గ్రామంలోని ప్రతివాది కాలాకు ఐప్రతయి వేలంకావలసి అస్తి వివరం:

డి॥ నె 209 రు య 10–05 ట్లలో ప్రతి వా ది కి హక్కుగల య 0–50 సెంట్లకు హద్దులు: [తూ] కుందాలచామిరెడ్డి [ద] పిట్టు గాంధిరెడ్డి వగైరా [వ] బొమ్మిశెట్టి సుబ్బారావు [ఉ]వుప్పు కృష్ణమూర్తి యీ హద్దులమధ్య 0–50 ట్లు మాగాణి కోర్టు డిక్రీ మ్మ త్తు రూ 2000 లు. వా యి దా 16–10–67 తేది.

—కె యస్. వి. సుబ్బారావు,
వాది అడ్వకేటు.

బాపట్ల డి॥ ము॥ కోర్టులో

S. C. 281 of 66 E, P. 610 of 66

రాది మల్లిఖార్జునరావు —డి. హో.
సాతులూరి దారమ్మ పరవ్ అక్క మ్మ
—జె. డి.

డి. హో. తరపున వేలం కావలసిన స్థిరాస్థి షెడ్యూలు:- గుంటూరు డి॥ చీరాల సబ్ డి కుంకలమ్మరు గ్రామములో యీ నెంబరు ప్రతివాదికి హక్కుభుక్తము గల (లేటు సత్యానందంగారి) అస్తి:

అయిటం 1. [తూ] మేకా అబహాం [ద] గబ్బి [ఉ] తాటివర్తి దూదూబు [ప] బొన్నలగడ్డ దానిపు వగైరా యీ హద్దుల మధ్య మమారు యు 0–2 ట్లు గ్రామకంఠ నివేశనభూమి యిందులో 1 దూలము మట్టిగోడల పూరియిల్లుకోనహా వర్కారు వారిపాటు రూ 300 లు.

అయిటం 2. [తూ] గోవతోటు మహలక్ష్మమ్మ వగైరా [ద] గబ్బి [ప] మేకా అబహా [ఉ] గబ్బి యీ హద్దుల మధ్య మమారు యు 0–04 ట్లు గ్రామకంఠ యిందులో 1 దూ మట్టిగోడల పూరియిల్లుతో హోవర్కారువారిపాటు రూ 400 వేలంవాయిదా 16–10–67. వర్డర్ హియరింగు 23–10–67.

—వై. ఆర్. కె. రెడ్డి, అడ్వకేటు.

జమీన్‌రైతు

శ్రీ ప్లవంగ భాద్రపద బహుళ దశమి శుక్రవారం 29-9-1967

ధాన్యసేకరణ : ధరలు

ఆహారకొరతను ఎదుర్కొనడానికి మన కేంద్రప్రభుత్వం ఈసారి కొంత ముందుగానే సేల్కొనదలచినట్లుంది. ముఖ్య మంత్రుల సమావేశాన్ని ఏర్పాటుజేసి ఆహార మండలాలు, ధాన్యసేకరణ, ధరలు మున్నగు విషయాలను చర్చించి నిర్ణయాలు తీసుకున్నది.

అమెరికావంటి దేశాలు అడిగినన్ని ఆహార ధాన్యాలు అవ్యగా పంపుతుంటే, మనం ఎక్కడున్నామో, మన పరిస్థితివిమిటో తెలియలేదు. అధికోత్పత్తి పేరుతో అర్భాటాలు, ప్రచారాలు అధికంచేశాముగాని, వున్న వుత్పత్తి కూడా అడుగంటిపోయింది. ప్రణాళికా లక్ష్యాలు కాగితం మీదనే వుండిపోయాయి. చదవేస్తే వున్న మతి పోయినట్లు, ప్రణాళికలొచ్చేనరికి వున్నవంటకూడా పోయింది. ప్రకృతి వైపరీత్యాలు, జనాభా పెరుగుదల ఈ విఫలతకు, కొరతకు కారణమైనా – మన వ్యవసాయ పథకాలు–అధికోత్పత్తి కృషి అవాస్తవికమైనవైనందువల్ల, ఆరంగంలో చేసినవ్యయం దండుగైపోయింది! అమెరికా విగడీసేవరకు, ఇంకెక్కడా ఆహార పదార్థాల పరపతి వుట్టకపోయేవరకు, గత్యంతరంలేక ఇప్పుడివ్వడు తవుడుక లాడుతున్నారు. అయినా ఈకృషి చాలదు, ఈశ్రద్ధ చాలదు, ఈ కేంద్రీకరణచాలదు. వాస్తవిక దృక్పథంతో, రైతుకు–భూమికి ప్రభుత్వ సహాయసహకారాలందే ఆచరణయుక్తమైన పథకాలు అమలు జరగడం అవసరం.

ఈ వారంలో ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం కొన్ని ముఖ్యమైన నిర్ణయాలను చేసింది. ఆహారమండలాలకు సంబంధించి, ప్రస్తుతమున్నట్లే పిరాష్ట్రానికారావ్యం ఒక ప్రత్యేకమండలంగా వుండునట్లు నిర్ధారించింది. ఇంతకంటే వుత్తమమైన పిర్పాటు ఈ వరిస్థితుల్లో వేరొకటి కనవడదు. విస్తృతమైన ఆహారమండలాలు రైతుల దృష్టితో లాభదాయకమైనవే. ప్రక్కనవున్న తరుగురాష్ట్రాలకు స్వేచ్ఛగా ధాన్యం రవాణాజరిగే అవకాశముంటే, రైతులు వండించే ధాన్యానికి మందిధర గిట్టుబాటవుతుంది; జతనికి ఆశ వుత్సాహం వుంటాయి. కాని దీనివల్ల మిగులురాష్ట్రం తరుగురాష్ట్రమైపోయే ప్రమాదముంటుంది. ఉన్న ఆందోళనకర వరిస్థితులకు, అగ్గదరగోళపు వరిస్థితులను జతచేయడం వుచితంకాదు.

ఈసంవత్సరం మొదటిపంట గతరెండేళ్ల పంటకంటే ఎక్కువగా వుంటుందని మన ఆహారశాఖాధివతుల అంచనా. దాదాపు 10 కోట్ల టన్నుల వుత్పత్తి వుంటుందని అశిస్తున్నారు. మొదటి వంటనుండి 70 లక్షల టన్నులు సేకరించాలని, ప్రొక్యూర్‌మెంటునుకట్టుదిట్టంగా జరపాలని అనుకున్నారు. దీనికి కావలసిన పిర్పాట్లవిషయం రాష్ట్రప్రభుత్వాలనే చూచుకోమన్నారు. ధాన్యానికి గర్ణయించవలసిన ధరల విషయంలో మార్గదర్శకసూత్రాలు మాత్రం నిర్ణయించి వాయిదావేసి, పెంచగూడదని కేంద్ర ధరనిర్ణయసంఘం అభిప్రాయపడిందట. పెంచకుంటే ప్రొక్యూర్‌మెంటు లక్ష్యం నెరవేరదని, అధికోత్పత్తికి ప్రోత్సాహం వుండదని కొందరు ముఖ్యమంత్రులు స్పష్టంగా చెప్పినట్లున్నారు. రైతులకు మందిధర గిట్టుబాటు కానిదని చెప్పలేముగాని, కేరళ మైసూరు ప్రభుత్వాలు నిర్ణయించిన ధరలతో పోల్చినపుడు, తక్కువని చెప్పక తప్పదు. కేరళ ప్రభుత్వం తన రైతాంగానికి అధికధర యిస్తుండగా, ఆంధ్ర ప్రభుత్వం తనరైతులనుండి తక్కువ ధరకుకొని కేరళకు ఎగుమతి చేయడంలోని నమంబనత్వం ప్రశ్నించదగినదే అవుతుంది. ప్రొక్యూర్‌మెంటు ప్రవేశపెట్టినా, సేకరించేదిపోను, మిగిలిన ధాన్యం రైతు స్వేచ్ఛగా అమ్ముకునేటట్లు, మిల్లర్లు స్వేచ్ఛగాకొనే అవకాశంవుంటే, రైతుకు ఎక్కువధర గిడుతుంది. వాతావరణ అననుకూలతలవల్ల వంటలు తగ్గుతూ; వ్యవసాయపు ఖర్చులు పెరిగిపోతున్న ఈరోజుల్లో ప్రభుత్వం ఇస్తున్న ధర రైతుకు పెద్ద లాభసాటిదికాదు. అది రైతు చావకుండా బ్రతకడంగా, వ్యవసాయం మానకుండా చేయడంగా వుంటుందేగాని, రైతు సుఖజీవనానికి దోహదమివ్వదు. ప్రభుత్వం మంచిధర యివ్వకుండా, రైతుస్వేచ్ఛగాఅమ్ముకోనివ్వకుండా నిర్బంధంలో వుంచడం న్యాయంకాదు. అన్నిరాష్ట్రాలలోని ధరలను వరిశీలించి, వాటికంటే ఎక్కువగా కాకపోయినా, వాటితో సమానంగా నైనా అంధ్రరైతుకుకూడా ధరయివ్వడం ధర్మం. తిమ్మారెడ్డిగారివంటి రైతు కష్టసుఖాలు తెలిసినవారు, ఇందుకోసం కృషిచేయాలని, అవసరమైతే పోరాడాలని మా కోర్కె.

ప్రొక్యూర్‌మెంటు అంటే రైతులకుభయం, చట్టాల అడకత్తెరలకు, అధికారిజులుంకు గురియై, గతంలో రైతు నలిగిపోయాడు. అలాంటి వరిస్థితి ఇవ్వకుండా చూడడం; ఎవరు ఎంతధాన్యం యివ్వాలనేది ముందేనిర్ణయించి, తెల్పి, వెంటనే తీసుకోవడం అవసరం. ప్రభుత్వం నిర్ణయించేధర– మార్కెట్‌ధరకు పెద్దగా తేడాలేనప్పుడు, ప్రొక్యూరుమెంటుకూడా కష్టతరం గాబోదు.

ఈ వారం విశేషాలు

కేంద్రమంత్రివర్గంలో కొన్నిమార్పులు రూడిగా వుండబోతాయనే అర్థమవుతున్నది మొత్తానికి. ఏయే విధంగా మార్పులు వుండబోతాయోకాని వూహాగానాలుమాత్రం నానారకాలుగా కనవడుతున్నాయి.

బి. బి కృష్ణమూదారిగారు మంత్రి కావచ్చుననేది వొక వూహాగానం. మనది. నంజీవయ్యగారుకూడా కావచ్చునని మరొక వూహాగానం. ఇంకొకరు కావచ్చునని ఇంకొక వూహాగానం.

హరిజనులు, గిరిజనులు వగైరా చెరుకవడిన బలాలనుంది, మున్సిమ్‌ల నుంది కొందర్ని మంత్రులుగా తీసుకోవాలని ఆయావర్గాల నుంది వొత్తిడి కాగా వున్నదట. వీమైతేనేం అపేరుతో మరికొందరు కొత్తమంత్రులు నియమింపబడతారని వొకవార్త. డి. నంజీవయ్యగారి పేరు యీ నందర్భంగానే వినబడుతున్నది.

ఈ అక్టోబరు 8, 9 తేదుల్లో ప్రధాని ఇందిరాగాంధీగారు తూర్పు యూరప్‌దేశాల పర్యటనకు వెళ్లబోతున్నది; ఈ లోగానే మంత్రివర్గం మార్పులకు సంబంధించిన ప్రకటన మనచేతిన బడబోతుందని కొందరు విషయజ్ఞులు వూహిస్తున్నారు.

ఈ మంత్రివర్గవిస్తరణవ్యాధి మద్రాసు రాష్ట్రానికికూడా వ్యాపించిందా అనిపిస్తున్నది. ముఖ్యమంత్రి అడ్డాదుర్రెగారు యిటీవలి ప్రకటననుబట్టిచూస్తే– (పాపం అక్కడి మంత్రులకు వివిధ శాఖలద్రింద వనిభారం ఎక్కువగానే కనవడుతున్నదట!)– వచ్చే వొకటి రెండు నెల్లోనే మద్రాసుకు అదనంగా మరికొందరు ద్రవిడ మన్నేత్రకజగం మంత్రుల నియామకం జరగవచ్చుననిపిస్తుంది. వని భారమా? లేక తన అనుయాయులనుండి వొత్తిడిభారమా? మద్రాసు వి. రథ్ధు. డి. మంత్రి శ్రీ కరుణానిధి కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోలుకొంటున్నాడు!

మద్రాసు ఎం. బి. బి. ఎస్. కోర్సులకు విద్యార్థుల 'ఎంపిక' తతంగంహైకోర్టు దాకా ఎక్కింది. ఎం. బి. బి ఎస్. కు సెలక్టుకాబడిన కొందరికంటే తమకు ఎక్కువమార్కులు వచ్చి వా సీట్లివ్వక

—కొరవ 11వ పేజీలో

నిక్సోతో పెండ్లి!

అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్ కూతురు-18ఏళ్ల విద్యార్థినిగా వున్న అయన పిన్నవయస్క కూతురు-22 ఏళ్ల విద్యార్థినిగావున్న వొక సిగ్రో యువకుణ్ణి ప్రేమించి,పెళ్లాడింది. రస్క్ దంపతులు, అబ్బాయి తల్లి దండ్రులు అవివాహితి పోవడైనారు. అంతవరకు బాగానేవుంది!

తనకూతురు సిగ్రోను పెండ్లి చేసుకున్నందువల్ల అమెరికా వరిపాలనా వ్రతిష్ఠకు భంగం వేయరుతుందేమోనని,రస్క్ తనమంత్రిత్వానికి రాజీనామాయిస్తూ కాన్సల్ గారికి లేఖవ్రాశాడట. అయనదాన్ని అంగీకరించలేదటఅనుకోండి. మన దేశంలో మంత్రులు ఇంత బుద్ధి తక్కువ చనిపేస్తారా?



ఆరడుగులకు మించిన పొడగరులు-అమెరికా రాయబారిగావుండిన ఆచార్య గాల్‌బ్రైత్‌తో: ఏ. సి. 'ఫ్రీ'గా సిగరెట్ ముట్టించి చనువుగా మాట్లాడుతున్నారు. మధ్యలోనున్నవారు డాక్టరు చెన్నారెడ్డి.

లోకవృత్తం
లోకసంచారి

టిబెట్ విమోచనకు మన ప్రభుత్వం చేస్తున్న దేమిటి?

మనకు నాథులా వద్ద టిబెట్ ప్రాంతం చక్కగానేర్పె అవకాశం దొరికింది. మనం ఔదార్యంతో దానంచేసిన ప్రాంతం తన చేతిలోనుంచి జారిపోతుందని చైనా భయపడినది. మన సిక్కింరక్షణ జలవడితే టిబెట్‌లోకి మళ్లీ దాలైలామా రావడం ఖాయమని చైనా తలచింది. అందువలన, గిల్లికయ్యం పెట్టుకుని, మన పరిస్థితిని పరిశీలించి, దెబ్బతిని, చైనా తోకముడుచుకున్నది. కాని ఇది తాత్కాలికమేనని మనం గ్రహించవలెను.

ఇంతజరిగినా మన కేంద్రానికి కండ్లు పూర్తిగా తెరువుడు పడడంలేదు. టిబెట్ విమోచనం పూర్వంకంటె సులభంగా జరిగే ఈ సమయాన, అందుకై మన ప్రభుత్వం చేస్తున్నదేమిటి? ఇటువంటి విషయాలలో అంతర్యాలన్నీ తెలిపే వీలులేదని మేమెరుగుదుము. కాని పైకి తెలిసినంత వరకు మన కేంద్రంవారి అంతరంగమందు ఆ విమోచన సంకల్పం దృఢంగా కలిగిందా అని మా సంశయం. కలగకుంటే ఇకనైనా కలగవలెను.

• • •

చైనా ఎత్తుగడలను గూర్చి, దాని స్వభావాన్నిగూర్చి మనం చీకట్లో వున్నామేమోగాని, మనలను 'ఫ్రెండ్'గా చైనాను 'బ్రదర్'గా పరిగణించిన రష్యా ఇప్పుడేమంటున్నదో విన్నారా? ఒక దస్తావేజ్ సాక్ష్యంపై ఆధారపడి మేము పలుకుతున్నాము. సెప్టెంబర్ 16 వ తేదీన వెల్వడిన 'సోవియట్‌రివ్యూ' (ఢిల్లీనుంచి ప్రచురణ) చదవండి.

మచ్చుకు అందులోని ఒకతునక: "మావోబృందం 'కల్చరల్ రెవల్యూషన్' అని పిలిచేది నిజంగా కౌంటర్ రెవల్యూషన్. చైనాలోని పీపిల్స్‌డెమోక్రసీకి అపాయం కలిగించి. నిబంధనావళి ప్రకారం ఎన్నికైన పార్టీసంస్థలు, ప్రభుత్వసంస్థలు మాయమైనవి. కార్మికసంఘాలు, కమ్యూనిస్టు యువజనసంఘాలు, ఇతర ప్రజాహిత సంస్థలు రద్దయినవి. ప్రజల అవరాధిమానాలకు పాత్రులైన నాయకులు, చైనా విప్లవంలో పాల్గొన్న అతిరథులు, మిలిటరీ కమాండర్లలో ముఖ్యులు, సంస్కృతి-విజ్ఞానం పెంపుచేసే పెద్దలు — ఇటువంటి వారిని అనేకులను అవమానపరుస్తున్నారు; అమానుషమైన చర్యలకు గురిచేస్తున్నారు. సాంఘికంగా కార్మికులు, కర్షకులు పొందిన ప్రయోజనాలను శూన్యం చేస్తున్నారు."

ఆవిధంగా రష్యా స్పష్టంగా చైనాను ఖండిస్తున్నా, చైనా వ్యామోహం మన దేశంలో ఇంకా కరగలేదు. ఈ దౌర్భాగ్యానికి హేతువు? పెద్దలు, పిన్నలు సూక్ష్మంగా ఆలోచించండి.

• • •

వియత్‌నాంలో దక్షిణప్రాంతం తటస్థంగావుంటే తమ కంగీకారమని రష్యన్ల సూచన. దీనిభావం? ద. వియత్‌నాంలో యిప్పటికీ విస్తారంగా పలుకుబడిని వియత్‌కాంగ్ (కమ్యూనిస్టు గెరిల్లాలపక్షం) కలిగివున్నది గనకనూ, అమెరికన్ల బలంతో దానిని పమ్ముచేయదలచిన ప్రభుత్వం ఒకటి ఏర్పడింది గనుకనూ, రెంటికీ జగడంలేకుండా ఆ సీమను తటస్థంగా వుంచితే మంచిదని అభిప్రాయం. తాటస్థ్యానికి అమెరికాలో ప్రజాభిప్రాయం కొంత అనుకూలంగా వున్నదని చదువరులెరుగుదురు. కాని మొత్తం వియత్‌నాం కలిసి తటస్థంగా వుండేట్లయితే అంగీకారం కుదురునేమోగాని, కేవలం ద-వియత్‌నాం తాటస్థ్యాన్ని ఆమోదిస్తారా?

• • •

పశ్చిమాసియా కలహ నివారణకై టిటో సూచన్న పథకం ప్రకారం ఐదు రాజ్యాలు పూనుకోవలెను — ఇండియా, పోలాండ్, బ్రిటన్, రష్యా, యుగోస్లావియా ఇందులో ఇజ్రాయిల్‌పై అభిమానం గలదేశం బ్రిటన్ మినహా మరేది?

జైళ్లలో జంటసుఖాలు!

1 అమెరికాలోని మిసిసిపి రాష్ట్ర చెరసాలలో వొక విచిత్రమైన ఆచారముందట. ప్రతినెలా వొకటో ఆదివారం, మూడో ఆదివారాలవూట ఆ జైల్లోవుండే నేరస్థులు తమతమ పెళ్లాలతోకల్సి, ఆజైలు ఆవరణం 21 వేల ఎకరాల ఎలపాన నిర్మించివుంచే చిన్నచిన్న గదుల్లోకిదూరి హాయిగా సుఖించవచ్చునట! ఆజైల్లో యీమాదిరిగా దాంపత్యసుఖాన్ని అనుభవించేందుకు అధికారులే అనుమతిస్తారట! గదులుకూడా 8 × 10 అడుగుల వెడల్పులోవుండి వొక పడక, అద్దం గిద్దం అన్నీవుంటాయట.

ఈ ఆచారంవల్ల వివాహాలు విచ్ఛిన్నమవకుండా వుండడమే కాకుండా, జైల్లో ఏ గొడవలూలేకుండా నేరస్థుల నైతికస్థాయికూడా బాగుంటున్నదట. మరీ రాటుదేలిన నేరస్థులకు, బ్రహ్మచారి నేరస్థులకుమాత్రం యీ సౌకర్యం వుండదట! వాళ్లకుకూడా యీమాదిరి సౌకర్యం వుండాలని, యీ సౌఖ్యానుభవాయం కల్గించాలని 'లబోదిబో'మని మొత్తుకుంటున్నారట!

2 స్వీడన్‌లో మరో రెండడుగులు ముందుకువెళ్లారు. జైల్లో ఏ గొడవ చేయకుండా గుట్టుగావుండేవాడొకణ్ణి పిరి-నువ్వు పెళ్లి చేసుకోవాలనుకొన్న అమ్మాయితోవెళ్లి నీయిష్టంవచ్చిన కొత్తచోట హాయిగా సుఖించు-అన్నారట. అయితే వారానికొకసారో, నెలకొకసారోవచ్చి జైలు అధికారులవద్దకువచ్చి కనపడిపోవాలట. ఇట్లా ఈక్రిస్మస్‌లోగామరికొన్నిజంటలను జైళ్లనుండి విడుదలచేసి హాయిగా బ్రతకొమ్మని బయటకు పంపుతారట!

3 జీవితఖైదు శిక్ష అనుభవిస్తున్న తన భర్తతో దాంపత్యసుఖాన్ని పొంది, తల్లినయ్యేందుకు అవకాశం కల్పించాలని వేడుకుంటూ వొక ఇటలీ యువతి అధ్యక్షునికి వొక 'పిటిషన్' పెట్టుకున్నదట. నాలుగు సంవత్సరాల క్రితం యీ యువతి జైలులోనే అతన్ని వివాహమాడి, అతనితో జైలు అధికారుల సమక్షంలో రెండుగంటలపాటు (హనీమూన్) మధుమాసంకూడా గడిపివున్నదట.

శివసేనాధిపతి వాదాలు : సిండికేట్ బొంబై నేత విజృంభణ : బంగాళీ నాయకుని పతనం!

శివసేన- ద్రవిడ మున్నేత్రకజగం- రెంటి చరిత్రనూ సంగ్రహంగా సమీక్షించడం జరిగింది- గతవారం ఈశీర్షికలో. చదువరులు దానిని జ్ఞప్తికిదెచ్చుకుని శివసేనాధిపతి సుడువుల తాత్పర్యాన్ని గ్రహించండి.

స్వతంత్రపార్టీ కార్యదర్శియైన మధుమెహతా ఇంట్లో బొంబైలోని మద్రాసీలకు (కేరళీయులకు) శివసేనకూ మైత్రి సమావేశం జరిగిన తదుపరి, ఒక ప్రజాహిత సంఘ పక్షాన శివసేన చర్యలపై ఒకగోష్ఠి జరిగింది. ఆ సేన కార్యక్రమాన్ని తీవ్రంగా ఆక్షేపించేవారనేకులు ఆగోష్ఠిలో పాల్గొని తమ అభిప్రాయాలను నిర్మొగమాటంగా వెల్లడిచేశారు.

అంతావిని శివసేనాధిపతి అన్నాడు గదా:- 'ద్రవిడ మున్నేత్రకజగాన్ని, లెఫ్టిస్ట్ కమ్యూనిస్ట్ పార్టీని శాసనబద్ధంగా వుండనిచ్చేవారు శివసేనపై కారాలు మిరియాలు నూరటం న్యాయమా? మా మాట ఒకటే- ఈ రాష్ట్రంలో వుండేవారంతా దరం మహారాష్ట్రులం అనేభావనతో మెలగవలెను.'

తమిళనాడులో జాతీయవాది- సత్యమూర్తి శిష్యుడు- మాజీ ముఖ్యమంత్రి- కాంగ్రెస్‌అధ్యక్షుడు అయిన శ్రీశ్రీశ్రీ కామరాజ వైద్యశేఖరుడు ద్రవిడకజగాన్ని ఆదరించాడు; ద్ర. క. నాయకుడు పెరియార్ ఇ. వి. రామస్వామినాయకర్ ప్రథమంలో వురక్తి అనగా విప్లవం రావాలన్నవాడు కామరాజ్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి తన కోర్కె ఆ ప్రభుత్వ స్థాపనతో చాలవరకు నెరవేరిందని అన్నాడు.

విశత్పరిణామ మేమనగా శ్రీమాజ చక్రవర్తి రాజగోపాలాచారిఅవర్గల్ (మాజీ ముఖ్యమంత్రి- కేంద్రమంత్రి – గవర్నర్ జనరల్- మళ్లీ ముఖ్యమంత్రి) ద్రవిడ మున్నేత్రకజగాన్ని బలపరచి, సంస్కరించి,దానికి పట్టాభిషేకం చేశాడు.

కామరాజ్‌యత్నంవలన పెరియార్‌లో పెద్దమార్పేమి రాలేదు. ఇటీవల ఆయన జన్మదినాన అణ్ణాదురై, కామరాజ్ ఉభయులు హాజరై తమ ఆనందాన్ని వెల్లడించినసమయాన జరిగినసభలో మాట్లాడుతూ తమిళం అమిత అనాగరకమైన భాష గనక ఉన్నతమైన ఆంగ్లభాషను తమిళులు విడనాడరాదని (!) ఆయన (పెరియార్) సెలవిచ్చాడు.

అందువలన శివసేనాధిపతి వ్యాఖ్య ద్రవిడకజగానికి వర్తిస్తుందిగాని ద్రవిడ మున్నేత్రకజగానికి వర్తించదు.

ఇక పోతే లెఫ్టిస్ట్ కమ్యూనిస్టులపై అంకుశ విధించవలెనన్న శివసేనాధిపతి కోర్కెనే మరొకవిధంగా, మరొక సందర్భంలో భారతీయ జనసంఘ నాయకుడు బలరాజ్‌మధోక్ వెల్లడించాడు.

బంగాళంలో రెండువైపులా లెఫ్ట్‌కమ్యూనిస్టుల (మార్క్సిస్టుల) పై 'దాడి' ఆరంభమైనది. మైదానంలో సంయుక్త సోషలిస్టు పార్టీ (లోహియా బృందం) మార్క్సిస్టులను గట్టిగా ఎదుర్కొంటున్నది. ప్రభుత్వంలో మార్క్సిస్టేతరపక్షాలు ఏకమై మార్క్సిస్టులను ప్రభుత్వ ప్రాంగణంలో నుంచి తొలగించి ఎదుర్కోవాలనే చిత్తవృత్తిని అలవర్చుకున్నది.

కాంగ్రెస్‌నాయకుడు నందా ఈ మార్క్సిస్టులతో లోపాయకారీగా వర్తించిన అతుల్యఘోష్ గుప్పిట్లోనుంచి బంగాళంలోని కాంగ్రెసును తొలగించి, మార్క్సిస్టులను తరిమే అజయ్ ప్రభుత్వానికి అండదండలను దేకూర్చే యత్నంలో వున్నట్లు వినికిడి.

కేరళలో రైతిస్టులతో సహా మార్క్సిస్టులను ఢీకొనవలెననే సంకల్పించారు. సంయుక్తసోషలిస్టుపార్టీమంత్రి కుంజా విడిచిన క్రైమ్‌బాంబును పాఠకులు గమనించేవున్నారు. 'ఓనం' పండుగ సమయానికి గట్టిగా సేకరణ సాగించివుంటే తిండికిన్ని తిప్పలుండేవికావని బహిరం

—తరువాయి 8 వ పేజీలో

వారం వారం
దేశ భ్రమ్మరి

నందా "ఫూల్" కావలసిందే!



అతుల్యఘోష్ పెత్తనం పోతేగాని బెంగాల్‌లో కాంగ్రెసూ బాగుపడదు; ఆరాష్ట్రం చైనా భక్తుల చేతినుండి విముక్తమూ కాదని బంగాళం బంగాళం కోడైకూస్తున్నది. ప్రజల ఈ అభిప్రాయాన్ని గమనించే. కాంగ్రెస్ కార్యవర్గ పరిశీలకుడుగా పోయిన శ్రీ నందా ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాన్ని రద్దుచేసేసి. తాత్కాలికకమిటీని నియమిస్తున్నానుపొమ్మని ప్రకటించేశాడు. నీ కెవడిచ్చాడీ అధికారం? అని అతుల్యఘోష్ అడ్డంతిరిగి అడిగాడు. అతుల్య బాబును కాంగ్రెస్ కార్యదర్శి సాదిక్ సమర్థించాడు. మధ్యలో నందా తెలివితక్కువవాడై పోయాడు! కాంగ్రెసును సంస్కరించడం బ్రహ్మవల్లకూడాకాదు!

ఏ. సి. నిర్యాణం: కవుల పద్య కుసుమాంజలులు

ఇంతటోడు తిరిగి పుట్టగాబోడు

శివారెడ్డి

అంతరించిపోయె ఆంధ్ర తేజోరాశి,
కూలిపోయె రెడ్డి కుంజరమ్ము,
వొరిగిపోయె సింహపురి మేరుధరమ్ము,
తరలిపోయె ఏ.సి. తనువుబాసి!!

పల్లెటూరిరైతు, పసిపాపహృదయమ్ము,
గుండెకాయ పెద్ద బండెడంత,
ఇంతటోడు తిరిగి యిక బుట్టగాబోడు
మంత్రి ఏ.సి. వంటి మనిషిలేడు!

విశదబుద్ధిమంత్రి ఏ. సి. ప్రస్తావనే,
వీధివీధి ప్రజలరోదనాలె,
అన్నిచోట్ల వేదికన్నీటిబాష్పాలె
తెలుగునాట అంతశోకానలమ్ము!

లక్షలాది ప్రజల లాలించగలిగావు
బాగుచేసినావు బాధమాన్చి,
నేడు దిక్కు లేని నిబాధలోకార్చ
అక్కటకట! పోతె అసువులీడి!

చేసినావు సేవ ధైర్యమునుగానుండి
మున్సిపాల్టికీవు ముప్పదేళ్లు,
అంతకంటెనీదు అధికృతమెటాట
రూఢిబరుపవేరె యువావుల్ల!

చెదిరిపడదునీదు సింహగర్జన ఆంధ్ర
రాష్ట్రశాస్త్రసభలో, రావుయింక
మీదపత్రికల్లో మీదైనబట్టెట్టు
లోటుపాట్లు చింతస్థితుమెంట్లు!

అట్టినాయకులౌదురు
చిట్టచివరమధ్యమధ్య చిత్రమునీవా
పుట్టినతోనే నాయకు
డిట్టివారు కొద్దిమంది యీలోకంలో!

కల్లకోదు, పైనకండవా, అద్దరు
లాల్చి, యింత పెద్ద లంగరుచుట్ట,
పింటలోనికట్టు పెన్సిలోదాదావా?
తిరిగిరావ? ఏ. సి! తరలిరావ!

ఎందుకమ్మయిట్లు ఎక్కెక్కియేడ్చేవు
తల్లిఅన్నపూర్ణ! వెళ్లినోరు
రాడు తిరిగి, పూలరథమెక్కి నీ మనో
హరుడు ఏ. సి తరలె అమరపురికి!!

ఏడీ మన ఏ. సి. రెడ్డి?

సురభి నరసింహం

ఏడీ మన ఏ. సి. రెడ్డి?
ఏడీ మన సుబ్బారెడ్డి?
లేడా మనకింక భువిని?
రాడా విడనాడి దివిని?
ఎటకేగెను భువింవీడి?
ఎటనుండెనో దివింజేరి?
ఎటుతెలిసెడు నతనిజాడ?
ఎఱుగనగునె దైవలీల
ఇంతలో విధియిట్లు
పంతాన మ్రింగునోటా?
ఎంతలో మన ఏ. సి.
వింతగా కనుమూసె!
బంధుమిత్రుల శోక
సింధువున పడద్రోసె,
అమరబృందమునెల్ల
ఆనందపడజేసె!
ఆసమన్వయమందు
ఘానుడోయన వెలసి,
వేడ్కతో నాశ్రితుల
వెలుగొందగాజేసె!
రూపురేఖలతోడ
నిపుణవాక్కులతోడ
ఎంతవారినిగాని
అంతలో గొనువాడు.

కార్యసాధనయందు
కదుదక్షతగా వెలిగె,
రాజ్యతంత్రమునందు
రహి చతురతగా మెంగెః
మాటలను, చేతలను,
మంచి లక్ష్యమ్ములను,
'తనకు తానేసాటి'
అనిపించుకొనె నతడుః
సింహపురి 'సింహ' మను
చిరకీర్తి బిరుదుదై
మకుటమొక్కటిలేని
మహరాజుగా వెలిగె!
ఆజానుబాహుండై,



ఆనందహృదయుడై,
వివిధరంగములందు
విజయుడై విలసిల్లెః
మంత్రివర్యుండగుచు
మహితవిభవుండయ్యు,
స్నేహసౌశీల్యముల
చెలువార వెదజల్లెః
అమలహృదయముతోడ
అలరించె మిత్రులను,
విహిత వదనముతోడ
వెఱపించె శత్రులనుః
నెల్లూరు పురవరము
తెల్లబోయెను నేడు,

కల్ల, కపటములేని
మననాయకుడు లేడుః
అట్టి నాయకుడింక
అవతరించుట యెపుడో?
దేశసేవను జేయు
దీక్షపూనుట యెపుడో?
మహిపదలి చిలినున్న
మహనీయగుణధనుడ!
ఇవెకొనుమ ప్రియజనుల
కవ్యకుసుమాంజలులుః

పూలబాటలబడి దేలిపోయె దివికి

ఊరుబిండి వెంకటసుబ్రహ్మణ్యం

అది పిడుగుపాటు! సర్వమ్ము నిశ్చేష్ట
'ఏ. సి.' గతియించె ననువార్త కిట్టసింహ
పురము మొత్తమ్ము శోకవాఃపూరమందు
మునిగె, నాబాలగోపాలము చలించ.

సింహపురమొక్క టేకాదు, శిష్టమైన
లక్ష్యసిద్ధియు, నిస్వార్థపక్షబుద్ధి,
ధైర్యవిస్ఫూర్తి గల్గిన దక్షులున్న
తెలుగునాడెల్ల దుఃఖించదే యొకింత?

అతనిసేవకు చిహ్నమే సన్నిలాంధ్ర
నములు ప్రియతమనాయకోన్నతినిగూర్చ
ప్రేమ్నద్రవియించు హృదయాల విస్తరించు
జయజయధ్వాన దుందుభి జగతిమ్రోగె.

అది యపూర్వ మహాద్భుతమైనదృశ్య
మహహ! శ్రీ 'ఏ.సి.' జన్మమాహాత్మ్యమేమొ?
లక్షలాదిగ జనుల సమక్షమందు
పూలబాటలబడి దేలిపోయె దివికి.

నిజము; నెల్లూరుప్రగతికై నిత్యమతడు
జీవితమ్మున యెనలేని సేవజేసె
దీని గుర్తించి తత్ప్రజ బూని దీక్ష
విగ్రహస్థాపనన్గూర్చి వ్యగ్రమగుత.

నీవిక మాకు లేనె లేవ!

గ్రంధి వెంకటరమణయ్య

ఏ. సి. అనినంత భయముతో అదరిపోయి
వంగి జోహార్లు అర్పించి రంగమదిన
వారువీరనులేక కన్నీరుబిడుచు
వుండె ఆంధ్రప్రదేశ్ ప్రజ గుండెపగిలి.

అమరలోకాన నిలచిన అమరజీవి
నీవులేని లోటెవరిచ్చి నిర్వగలము
ఏ. సి., ఏ సి.! నీవికమాకు లేనెలేవ?
చేయుచున్నాము జోహార్లు చేతులెత్తి.

రాలిపోతివా!

ఏ. రాధాకృష్ణమూర్తి

రాలిపోతివా ఏసి
రాలినారాలనీ రాత్నాలనినీవు
రాజకీయనాయకా! రావూరుసేవకా!
రంజింపజేసితివి నెల్లూరుజిల్లాను
రాష్ట్రమంత్రివర్యా! నెల్లూరుజిల్లా
మరచినామరపురాని నీసేవలు
పంపింగ్‌స్కీములు విద్యుద్దీపాలు
పంచిపెట్టితివి పల్లెపల్లెలకు
నెల్లూరుజిల్లా నీదేనంటారు
నెల్లూరురాజావు నీవేనంటారు
రత్నమంటి నీదేహం రాళ్ళపాలా!
రాష్ట్రమంతా ఒక్కసారిగగ్గోలా!
పోతివా ఏసి ధరణిపీడి
భువినుండివెడలినా దివినుండవా
చూడలేము నీరూపం భువిమీదనా!
నిలచియుండు నీరూపం-
హృదయపుటలనా!

—కొరవ 10 వ పేజీలో

బయటవారిదృష్టిలో ఏ. సి. వ్యక్తిత్వపు విలువలు

కీ. శే. ఏ. సి. సుబ్బారెడ్డికి కలం కైవారాలు

క్రోడీకరణ : బం గో రె

కైవారం అంటే స్తోత్రం అనేగాకుండా మన గ్రామప్రాంతాల్లో 'చుట్టుకొలత' అని కూడా అర్థమున్నది. ఈ ప్రాంతీయార్థంలో తీసుకున్నా - ఎ. సి. కి కలంకైవారం- అంటే ఎ. సి. వ్యక్తిత్వపు చుట్టుకొలతను కలంమాటలతో నిర్దేశించడమని అనుకొందాం.

బావుకులనబడే పత్రికా సంపాదకులు ఎ. సి. నిర్యాణం పట్ల సంపాదకీయాలు వ్రాస్తూ ఆయన వ్యక్తిత్వపు విలువల్ని గూర్చి పలువిధాలుగా ప్రశంసించారు.

ఇంగ్లీషులోనో, మరేభాషలోనో వొక సామెత వున్నట్లు జ్ఞాపకం- 'మీ వూరిని గూర్చినదిజం తెల్సుకోవాలంటే మీవూరు దాటి పదిమైళ్లన్నా నడిచివెళ్లు'- అని ఆ సామెతభావం.

అట్లనే వొక ప్రసిద్ధుడైన మనిషిని గూర్చినదిజం చెప్పగలిగినవాడు-ఆ మనిషి దరిదాపుల్లో అతి సన్నిహితంగా మెలిగే వాడికన్నా కాస్తదూరంగా మెలిగేవాడే మెరుగైనవాడు. అతి దగ్గరగా మెలిగేవాని 'జడ్జిమెంట్'లో రాగద్వేషాల అడ్డుతెరలుంటాయి. దూరంగా నిర్మమకారంగా చూచేవాడి దృష్టిలో అవివుండవు.

అట్లనే మన ఎ. సి. ని గూర్చి నెల్లూరువాడు-ఎవరైనాసరే-ఏమిచెప్పినా అందులో అంతులేని అనురాగంవల్ల వచ్చిన వాక్కులు; లేదా ద్వేషంవల్ల చెప్పినమాటలు విధిగా వుండకపోవు.

అందువల్ల ఎ.సి.నిగూర్చి నెల్లూరువాడుగా గాకుండా బయటవాడు చెప్పినమాటల్లోనే ఆయన నిజమైన వ్యక్తిత్వపు నీడలు కొన్ని కనపడతాయి. అందువల్ల కొన్ని ప్రముఖ పత్రికాభిప్రాయాలను ఇక్కడ క్రోడీకరిస్తున్నాము.

'ఆంధ్రజ్యోతి'

"ఎ. సి. నిష్క్రమణతో మన రాష్ట్ర రాజకీయాలనుంచి నిర్భీకత నిష్క్రమించింది; నిర్మొహమాటం నిష్క్రమించింది; ఆయనమిత్రులు వొక సహృదయుని కోల్పోయారు; ఆయన విరోధులు వొక ధీరోదాత్త శత్రువుని కోల్పోయారు; ప్రజలు వొక వుత్తమ సేవకుని కోల్పోయారు. ఆయన లేనిలోటు యింతలో తీరదు; ఎప్పటికోతీరినా పూర్తిగా తీరదు. నూటికో, కోటికో తప్ప అంతటి నరకస్వభావులు, అంతటి సాహసోపేతులు, అంతటి సహజౌదార్యవంతులు పుట్టరు.

"ఆయనది సింహమైన విగ్రహం, సింధువంటి మనస్సు. సిందుతనం తప్ప వెలితినెరుగని హృదయం.

"పలకరిస్తే, ఆయన నోరార పలకరించేవారు; స్నేహం చేస్తే, అంతేవాసిగా చేసుకునేవారు; కోపగించుకుంటే, ఉడబడా దులిపివేసేవారు. ఆగ్రహమైనా, అనురాగమైనా ఆయన విషయంలో వొక కొండవాగు, వొక పెద్దవరద, వొక అగ్నిపర్వతం.

"ఎదుట వొకమాట, చాటున మరొకటి ఆయనకు చేతకాదు. పెదవిపై తేనె, మనస్సులో విషం ఆయన తత్వానికే విరుద్ధం. ఆయన సత్యహరిశ్చంద్రుడు కాకపోవచ్చుగాని నూటికి 90 మంది కంటె కల్లకపటాలెరుగని వ్యక్తి.

"-ఇట్టి ఎ. సి. సుబ్బారెడ్డి మూడు దశాబ్దాలపాటు రాజకీయాలలో విరివిగా నెగ్గుకు రాగలిగినారో ఆశ్చర్యమే. ముఖ్యంగా ఇటీవలి రాజకీయాలలో ఆయన నెగ్గుకరావడం మరింత ఆశ్చర్యకరమైన విషయం. వీటివెంట పడేవారికి తప్ప దానికి ఎదురీదే వారికి యిది కాలంకాదు; వంతపాడేవారికి తప్ప ఎదురు చెప్పేవారికి ఇప్పుడు నూకలు పుట్టడంలేదు; చేతులు కట్టుకొని నిలబడేవారికితప్ప, తల ఎత్తుకొని నిలబడేవారికి యిప్పుడు పీట వేయరు..."

'ఆంధ్రజనత'

"ఆయన పుట్టిన ముహూర్తమెట్టిదో-సమరమే ఆయన జీవితం. వేయియుద్ధాలలో కాకలుతీరిన యోధుడు. రాజకీయంలో ఆయన సమరాంగణ చక్రవర్తి.

"నిన్నటివరకు ఆంధ్ర రాజకీయ కురుక్షేత్రంలో ఎటుచూసినా ఏడు నిలువుల ఎత్తున కనిపించిన శ్రీ ఎ. సి. నేడు లేరను కున్నప్పుడు కలిగేవెలితి, తొలగే వెలుతురు ఇంతింతకాదు.

"'దేహి' అని పొగడడం ఆయనకు తెలియదు. 'పాహి' అని అడగడం ఆయనకు రాదు. సూటిగా మాటతప్ప, చాటుగా మంతనం ఆయనకు లేదు. వదహారణాల తెలుగుతనం పోతపోసిన వ్యక్తిత్వం ఆయనిది.

"గోదావరీ తీరానపుట్టి, కృష్ణాతీరాన పెరిగి, పినాకినీతీరాన వ్యక్తిగా, రాజకీయశక్తిగా ఎదిగిన శ్రీ సుబ్బారెడ్డి.... ఆంధ్ర రాజకీయరంగంలోనే అగ్రనాయకుడుగా స్థిరపడడానికి ఆయన సమర ప్రవృత్తి మాత్రమేకాదు, సమరస ప్రవృత్తికూడా కారణమే.

"....స్వరూపం ఎంత గంభీరమో స్వభావం అంత దయాపూరితమని సన్నిహితుల అనుభవం. ఆత్మగౌరవానికి అగ్రచిహ్నమే ఆయన."

'ఆంధ్రభూమి'

"శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి వుదారస్వభావుడు... ఆయనలో అల్పత్వం మచ్చుకైనా కనిపించదు. మూర్తిలోనూ కీర్తిలోనూ ఆయన వున్నతుడు.

"సునిశితమైన ఆయన మేధకు ఏమరిపాటు వుండేదికాదు. దాపరికం ఆయనకు అసలే తెలియనివిద్య. మనోగత భావాలను లోలోకని నవ్వుతుండా ఎదటిమనిషికివచ్చే మెరమెచ్చుల మాటలాడడం ఆయనకు చేతకానిపని. అర్థతవున్నా అవకాశాలు ఆయనను దాటిపోవడానికి ఇది చాలవరకు కారణమైనది.

"శ్రీ సుబ్బారెడ్డి సంప్రదాయాల బాటలో కట్టుమానుకొని నడవలేదు. విశ్వాసాలకు భంగం కలుగుతుందనుకున్నప్పుడు బాల్యప్రవాహాంతైనా ఎదురీద దానికి వెనుదీయని తత్వమాయనది. ఈ ధీరోదాత్తలక్షణం ఆయనను అనేకమందికి

—కొరవ 10 వ పేజీలో

సంతాప శకలాలు

జనరంజకుడైన నెల్లూరు నాయకాగ్రణి ఏ. సి. నిర్యాణానికి ఆంధ్రజనాళి విలాపం

ఏ. సి. మరణం వారితో కొద్దిపాటి పరిచయమున్న వారిని కూడా కలచివేసిందనుటకు శాసనసభలోను, రాష్ట్రకాంగ్రెస్ సంతాపసభలోను వక్తలు– స్వపక్ష, విపక్షభేదం లేకుండా–వెలిబుచ్చిన అభిప్రాయాలేకాదు, పత్రికాముఖంగా జరిగిన ప్రకటనలేకాదు, వివిధప్రాంతాలనుండి వస్తున్న సంతాపవార్తలు, విన్పిస్తున్న విలాప వర్తమానాలుకూడా నిదర్శనం. ఇవన్నీచూస్తే ఏ. సి. నిష్కాపట్యం, నిర్మొగమోటపు మాటలు, నిరాడంబర ప్రవర్తన, నహాయ ప్రవృత్తి ప్రజల గుండెలకు ఎంత గట్టిగా గాలంవేసినవా అగపిస్తుంది. ఏ. సి. రాజకీయాన్ని వేలాదిప్రజ ఆఖరుసారిగా దర్శిస్తున్నవుడు అనుక్షణం అక్కడవుండి గమనించలేక పోయాముగాని; ఎంతమంది శోకసముద్రంలో మునిపోయారో, ఎంతమందికి కండ్లనీరు అవ్యయ ప్రయత్నంగా కారిపోయాయో చెప్పలేము.

బుల్లెయ్య శోకసంద్రంలో మునిగాడు

ఏ. సి. ప్రజాహృదయాలనేకాదు, అధికార్ల అభిమానాన్నికూడా ఎంతగానో చూరగొన్నారు. వారు రాజకీయాలలో వుండే వారితో తరచు ఘర్షణపడడం చూడాముగాని, తన క్రింద వున్న వుద్యోగులతో ఎంతో సౌమ్యంగా; నరసంగా వుండేవారు. వారిని ఎంతగానో ఆకర్షించేవారు. అందువల్లే వారు ఏ పదవిలోవున్నా కార్యాధికారిగా వ్యవహరించ గలిగే వారేమో నని విస్తుంది. వారు అధికార్లలో సైతం ఏ. సి. వర్గాన్ని సృష్టించుకో గలిగారేమోనని కూడా అగపిస్తుంది. మొన్న రాష్ట్ర వున్నత విద్యాశాఖాధికారి శ్రీ బుల్లెయ్య వచ్చాడు; ఏ. సి. రాజకీయంమీదపడి చిన్న పిల్లవాడిలా శోకసంద్రంలో మునిపోయాడు. దీన్ని బట్టిచూస్తే శ్రీ మల్లారెడ్డివంటి అధికార్లెందరో వచ్చారు. ఏ. సి. ఎన్నికలకాల మనమంతా ఎంతగా తన ప్రభావముద్రను వేయగలిగారో గమనించినవ్వాడు ఆశ్చర్యం కలుగుతుంది.

రెజిట్ ప్రకటన

ఏ. సి. మరణవార్తను ఆంధ్ర ప్రభుత్వం ప్రత్యేక గజిట్‌లో శోకసూచకంగా



కుండబ్రద్దలుకొట్టినట్లు మాట్లాడడం ఏ. సి. విలక్షణం. ఆలాంటి ఒక నిర్మొగమోటపు నన్నివేశం ఇది.

నల్లబార్డరుకట్టి ప్రకటించింది.– ''ఆనం చెంచురెడ్డి గారి మరణంతో ఒక ప్రముఖ ప్రజాసేవకుని జీవితం ముగిసింది... ఈ తీరని నష్టాన్ని ప్రజలతో పాటు ప్రభుత్వం కూడా వంచుకొంటున్నది''– అని అందులో వుల్లేఖించింది. లాంఛనంగా జరిగే ప్రకటనేఅయినా, సముచితంగా వుంది.

ఎ. సి.–అసెంబ్లీ కోరం

శాసనసభలో శ్రీ తిమ్మారెడ్డి గారు సామభూతి తీర్మానం ప్రవేశపెట్టగా, ఏ. సి. నిగూర్చి స్పీకరు నుబ్బారెడ్డి మొదలు నర్ల వేమయ్యవరకు వెలిబుచ్చిన అభిప్రాయాలు ఏ. సి. వ్యక్తిత్వానికి దర్పణంగా వున్నాయి. స్పీకరు నుబ్బారెడ్డిగారు ఏ.సి.వలె ప్రజాభిమానాన్ని పొందిన వ్యక్తి రాష్ట్ర నాయకుల్లో మరొకరు లేరంటూ, ఏ. సి. ఆకర్షణ శక్తికి చిన్న పాదర్శాన్ని చెప్పారు.– ''పదవిలో వున్నా లేకపోయినా అయనమట్టూ అనూ మాగే వారు. అదే ఆయనలోని గొప్పతనం. అందువల్లే సిలం నంజీవరెడ్డి, బ్రహ్మానంద రెడ్డిగారలు శాసనసభ సమావేశం జరిగే టప్పుడు ఏ. సి. ని అసెంబ్లీ పదలి వెళ్ల వద్దనేవారు. ఏ. సి. పోతే శాసనసభలో కోరం కొరతపడుతుందని వారి అభిప్రాయం.''– అని అన్నారు శ్రీ వి. వి. నుబ్బారెడ్డి. అమర్థ ఎ సి. షష్టిపూర్తి వుత్సవమప్పుడు అసెంబ్లీ నభ్యులంతా రవీంద్రభారతికి వచ్చేరారు; అసెంబ్లీలో కోరం లేకుండాకూడా పోయింది.

సుమిత్రాదేవి – సైదయ్య

''ఏ. సి. వలె అంతగా సామాన్యులకు అందుబాటులోవున్న నాయకుడు మరొకరు లేరు'' అని నర్ల వేమయ్య అన్నారు. ''ఆంధ్రదేశం ఒక గొప్ప మనిషిని కోల్పోయింది'' అంటూ నిర్వేదంతో లెఫ్ట్ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి- ''కాలాన్ని నిలబెట్టి నిశ్చలంగా ఎదిరించగల వ్యక్తిత్వమంటే నాకు ఇష్టం. ఎన్ని అడ్డంకులనైనా ఎదిరించే ధీశక్తిగల వారంటే నా కెంతో ప్రేమ. అందుకే ఈ లక్షణాలన్నిగల ఏ. సి. అంటే నాకు మితి మీరిన ప్రేమ, అభిమానం'' అని వాపో



వొడ్డు పొడుగులో నేగాదు, రాజకీయ గండాగొండితనంలోకూడా దీటైన నాయకత్వపుజంట–ఒరిస్సా ముఖ్యమంత్రిగా శ్రీ బిజూ పట్నాయక్, ఆంధ్ర పి. డబ్ల్యు. డి. మంత్రిగా శ్రీ ఏ. సి.

యారు. ''అంతటినిష్కపటిని నేనెరుగను'' అని శ్రీ నూకల రామచంద్రారెడ్డి కంటి నీరుబెట్టారు. నుమిత్రాదేవి ఏ. సి. తో పరిచయాల్ని క్లుప్తంగానికి శెప్పుకొని విలపించింది. ''ఏ. సి. నిత్య సంతోషి. సామాన్యులంటేచాలయిష్టం. తెలంగాణాకు చెందిన సామాన్య హరిజన శాసనసభ్యుడు సైదయ్యనుచూస్తే ఆయనకెంతో నరదా. సైదయ్యా! నువ్వు నిల్చొంటే నానడుముల దగ్గరకురావు అంటూ నవ్వుతూ ఆమాంతం సైదయ్య భుజాలమీద చేతులు వేసేవాడు. శ్రీలంకేఅయనకు ఎంతోగౌరవం.ఒకసారి శ్రీశైలానికి పోవాలనుకున్నాము. నువ్వు మంత్రివి, కారులో బురున వెళ్ళిపోగలవు అని ఏ. సి. తో నవ్వుతూ అన్నాను. నేనూ మీతోపే వస్తాను అని, మాతోపాటే మనోరమ బస్‌లోనేవచ్చాడు. అటువంటి ఏ. సి. ని ఎలా మరచిపోగలం?'' అన్నది నుమిత్రాదేవి. ఇక సైదయ్య వీడుస్తూ అన్నాడుగదా: తల్లిజన్మనిచ్చిన దగ్గరకు చేర్చినట్లు ఈ పేదవాణ్ణి ఆదరించాడు ఏ.సి. మాటిల్లాలో హేమాహేమి లెంతోమంది వుండగా, తనవరకు నన్ను ఆధ్యబుట్టి తేశాడు. సైదయ్యా దండవెయ్యి అన్నారు; వేయబోయాను; అందలేదు; నీకందదులే అని నవ్వుతూ ఆ దండ తీసుకొని నాకు వేశారు. అంతటి ఆత్మీయుడు నా కెక్కడ దొరుకుతాడు?''– నుమిత్రాదేవిలె, సైదయ్యవలె మరువలేని క్షణకాలాన్నే ప్రతిఒక్కరిలో కల్గించాడు ఏ. సి.

—కొరవ 8 వ పేజీలో



భారత ఆర్థికమంత్రిగా శ్రీ చింతామణిదేశ్‌ముఖ్, ఆయన సతీమణి శ్రీమతి దుర్గా బాయమ్మ 1954 జూలాలో నెల్లూరువచ్చినపుడు మునిసిపల్ ఛేర్మెన్‌గా వారికి పౌరసన్మానం జరిపి, వారితో వున్న ఏ. సి.



కావలికాల్వ శంకుస్థాపన సందర్భంలో కావలి బహిరంగసభలో మాజీ మంత్రిగా, నాటి పి. డబ్ల్యు. డి. మంత్రి స్వర్గీయ అల్లూరిని క్రీగంటచూస్తూ చెణుకులు విసురు ప్రయోగిస్తూ, అందరినీ నవ్విస్తూ వుపన్యసిస్తున్న శ్రీ ఏ. సి.

నెల్లూరు ఎన్నికల ఫలితాలు

(మొదటిపేజీకొరవ)

పౌరులు ఈఎన్నికలలో పిరోకటి పనున రిందారో అర్థంకావడంలేదు. ఒక నిర్దుష్ట మైన సూత్రాన్ని, విధానాన్ని ఆధారం జేసు కొని ఓటు వేశారాఅంటే అది లేదు. అనంవారి అభిమతాన్ని ఫలానానంగా పాటించారనుకుందామంటే కాన్సిల్ సభ్యత్వానికి కాలదోషంకూడా తిరిపోయిన అవర్గ దిరకాల నన్నహితుడు శ్రీ ఎలిశెట్టి నుబ్బరాయుడు ఓడిపోయి వుండకూడదు. కమ్యూనిస్టులపిద అగ్గ వాం వహించారాఅంటే రామకోటయ్య, ఎఁ. వి. కృష్ణయ్యలోటి ఎనిదిమంది గెల్చివుండరూడదు. చివ్వనవర్గం కాంగ్రెస్ వాదులను ఆభిశ సించారాఅంటే, ఆ అభ్యర్థులు ముగ్గురూ విజయం పొందివుండ కూడదు. మరి ఎందువల్ల ఫలితాలలో ఈఅనూహిత పరిణామం? అనంవారికి అనుకూలించిన ప్రత్యేక పరిస్థితులేమైనా వున్నాయా?

పి సి. మరణం, ప్రభుత్వ లాంచనా లతో అడంబరింగా జరిగిన వూరేగింపు- అంత్యక్రియలు అవర్గానికి కొంత సానుభూతిని చేకూర్చివుంటాయని కొందరి అభిప్రాయం. అది కొంతవరకు నిజంకావచ్చు. దావ్రతికుల పోరాటంగా వారు ఎన్ని కలలో పనిచేశారని, న్యంతడబ్బా మున్నెన్నడూ లేనంతగా ఖర్చుపెట్టారని, వారి ఆధిక్యతకు అడొక కారణంగా వుంటుందని కొందరివూహ. వారి అభ్యర్థులు పాతవారుకావడం, వార్డుకు పరిచయస్తులుకావడం, నోరుకలిగినవారు కావడం, ఖర్చుపెట్టుకోగలిగినవారు కావడం, ప్రత్యర్థులనంఖ్య ఎక్కువకావడం వారికి అనుకూలించిన మరికొన్ని కారణాలని కొందరి భావం. అవన్నికూడా అవర్గ విజయానికి కొంతకొంత దోహదమిచ్చిన కారణాలేఅనుకున్నా; అనలు కారణాలు ఇవికావు. ప్రజలకు మతిమరపు ఎక్కువని రాజకీయవాదులలో ఒక గట్టి నమ్మకం వుంది. ప్రజల అనుకూల ప్రతికూలతలు శ్వతికాలికాని, శాశ్వతాలుకావనే విశ్వాసం కూడా వారిలోవుంది. నెల్లూరు మునిసిపల్ ఎన్నికలలో అనంవారికి నంఖంధించి నంతవరకు ఈనమ్మకాలు నిజాలుగా రుజువైనాయనే అనిపిస్తుంది. పూర్వం వారిమీద వున్న వ్యతిరేకత, విముఖత ఈనాడు లేదు. వున్నదికూడా నంఘంపితరూపంలో లేదు. పి. సి. తర్వాత మునిసిపాలిటీమీద అతుటుంబంవారిది అదృశ్యప్రభావమేకాని ప్రత్యక్షసంబంధం లేదు. అంటే అరేళ్లుగా వారు అధికారంలోలేరు. రెండవది, జిల్లాలో జరిగిన ఓటర్ల నవభావమూ మారిపోయింది. 1965 లో పరిస్థితులం వేరు, వాతావరణం వేరు; ఈనాటి పరిస్థితులు వేరు. దీర్ఘవ్యవధి అవర్గంవారికి బాగ వునకరించింది. టనేజర్లలో పట్టువున్నవారు కాబట్టి నిలద్రొక్కుకోగలిగారు.

ఇక వ్యంటు విషయం కొంత అనందరగానే వుండినది. అభ్యర్థుల నిర్ణయం మొదలు, ఆర్గనైజేషన్ వరకు పటుత్వం కనబడలేదు. రైతు-శెట్టుల వరస్పర నహకారం లోపించింది. అఖరుకు ఒకవార్డులో లెట్టుల వ్యంటు అభ్యర్థికి బహిరంగంగానే వ్యతిరేకం చేశారు. ఇక చివ్రవవర్గం అనుకునే నాయకులందరి నమిష్టి కృషి, నహకారం వుండినట్లులేదు. పీరు కమ్యూనిస్టులతో కలవడం తెడ్డు నాకి వ్రతం చెడుచుకోవడమే అయింది. పీళ్ళుఇందరు కలసికూడా వూపు తీసుకరాలేకపోయారు. చివలమైనారు. పీటన్ని టికి తోడు దుర దృష్టమూ పీరికి ఎదురైనట్లుంది– 5 మంది అభ్యర్థులు 50 కన్నా తక్కువఓట్ల తేడాతో ఓడిపోయారు.

ఇక కొన్ని విశేషాలు:- మొన్న కానన నభ ఎన్నికల్లో ఓడిపోయిన రామకోటయ్య, ఎఁ. వి. కృష్ణయ్య, విమలమ్మ గారలు, ఇవ్వడు విజయులయ్యారు. అంటే దీని భావం వీరు పట్టణ పాలనకు అర్హులేగాని, రాష్ట్రపాలనకుకాదు అనా?

కానన్నభ ఎన్నికల్లో నెల్లూరులో విజయధ్వజాన్నెత్తిన జననంఘం అరు నెలలు కాకముందే తుడిదిపెట్టుకొని పోవడం గమనార్హమైన చిత్రమేమరి. నికార్సయిన జననఁమీయుడుగా ఒక్క రామచంద్రమూర్తి పోటీ చేయనూచేశాడు; ఓడిపోనూ పోయాడు!

టవుళ్లో ఒకజంట-దొంతంశెట్టి కన్నయ్య, అయనభార్య నుశీలమ్మ-విజయంపొందితే;మరోజంట-అనంతరామయ్య కామేశ్వరమ్మ-వరాజితులయ్యారు.

ఇక వార్డులవారీ, అభ్యర్థులవారీ ఓట్ల వివరం చదవండి.

1

గండవరపు సేతురామిరెడ్డి (రైట్ కమ్యూనిస్టు-వ్రస్తుతం) 986

మలిశెట్టి బైరాగయ్య(అనంవారిఅభ్యర్థి 612

374 ఓట్ల తేడాతో బైరాగయ్యను ఓడించి,'నవ్యాసి'సేతురామిరెడ్డిగెల్చారు.

2

కొలవర్తి నుబ్రహ్మణ్యం (అ. ఆ) 816

వడ్డె హనుమంతరావు (రై. కా.వ్ర) 770

బి. మొలకరత్నమ్ 9

46 ఓట్ల తేడాతో పాతవాడైన వడ్డె హనుమంతరావును ఓడించి నుబ్రహ్మణ్యం గెల్చికూర్చున్నాడు.

3

బండి వెంకటరమణారెడ్డి (అ. ఆ.) 1002

పెగడ్రాజు గోపాలరావు (రై.కా.వ్ర) 811

బైరబోగు చినపెంచలయ్య 234

గాజులవల్లి అదిశేషశర్మ 156

691 ఓట్ల మెజార్టీతో, మిగతా ముగ్గురికి వచ్చిన ఓట్లకన్నాకూడా ఎక్కువే నంపాదించి 'నిర్మలా'గజుడైన బండి వెంకటరమణారెడ్డి ఘనవిజయాన్నే పొందారు.

4

దొంతంశెట్టి కన్నయ్య (అ..ఆ) 344

సోమిశెట్టి చినవెంకటనుబ్బయ్య 273

కాశెట్టి హనుమంతరావు 188

కేవలం 71 ఓట్ల తేడాతో, పాతకౌన్సిలర్ కన్నయ్యగారే గెల్చికూర్చున్నారు.

5

వరుచూరు రామకోటయ్య (రై.కా.వ్ర) 541

ఎలిశెట్టి నుబ్బరాయులు 415

కొవ్వాడుల రంగయ్య 282

126 ఓట్ల తేడాతో, దాదాపు మువ్వయియేళ్లనుంది కౌన్సిల్లో తిష్టవేసి కూర్చుని వున్న ఎలిశెట్టి నుబ్బరాయులుగారిని ఓడించి రైట్ కమ్యూనిస్టు రామకోటయ్య గెల్చారు.

6

జనరల్

కంచెర్ల నుబ్రహ్మణ్యం (అ. ఆ.) 960

నాతా వెంకటశేషయ్య 915

నాతా వుల్లయ్య 33

జననఁమీయుడైనా స్వతంత్రుడుగా పోటీకిదిగిన నాతా వెంకటశేషయ్యకు వ్యతంచెడ్డా ఫలం దక్క లేదు 45 ఓట్ల తేడాతో కంచెర్ల నుబ్రహ్మణ్యమే గెల్చారు

రిజర్వుడు

దొంతంశెట్టి నుశీలమ్మ (అ ఆ) 973

వి. రమణమ్మ (కా. కా వ్ర టు) 939

34 ఓట్ల తేడాతో కర్త కన్నయ్యతో పాటు కార్య నుశీలమ్మ గెల్చింది.

7

నిడిగల్లు వెంకటకృష్ణయ్య (కా.కా.వ్ర) 662

వూనాటి పెదమూలకొండయ్య (అ. ఆ.) 561

ఛెర్మెన్ ఎన్నిక 9 తేది

నెల్లూరు మునిసివల్ ఛెర్మెఁ ఎన్నిక అక్టోబరు 9 తేది సాయంత్రం 4 గంటలకు జరుగుతుందట. ఇంతవరకు అనం వెంకట రెడ్డిగారే అభ్యర్థి; అణుమాత్రమైనా నందేహానికి అవ్కాశంలేదు.

అటుగళనన్నమైన వైనఛెర్మెఁ వదవిని అవర్గంలోనే దాలమంది ఆశిస్తున్నట్లుంది. ఒక ముస్లిమో, లేక ఒకవైశ్యుడో ఈ వదవిని అలంకరించేయవచ్చునని వదంతి. వ్యాపారరంగంనుండి రాజకీయరంగంలోకి ప్రవేశించిన కె. వి. ఆర్. కు గూడా గట్టిగా వుద్దేశ్యమున్నట్లుంది.

గూడూరు ఛెర్మెఁ ఎన్నిక కూడా 9 తేది మ. 2 గంటలకు జరుగుతుందట. కోటారెడ్డిగారు నిన్ననే అపాఁ నుండి గూడూరు చేరారట.

"మేము ప్రంటివాళ్లమే"

తాము అనంవారివర్గంలో చేరినట్టు ఒక అనత్యవ్యాదారం జరుగుతున్నదని, తాము వ్యంటులోనే వున్నామని, ఇక ముందుకూడా వుంటామని, ఈఅబద్ధ ప్రచారాలను నమ్మవద్దని 17, 25 వార్డులకౌన్సిలర్లు శ్రీ ఎం. మారుతి ప్రసాద్, శ్రీగులాం నత్తర్ వేర్వేరు ప్రకటనలద్వారా తెలియజేస్తున్నారు.

101 ఓట్ల తేడాతో లెప్టుకమ్యూనిస్టీయుడు ఎఁ. వి. కృష్ణయ్య గెల్చాడు మనంగా.

8

గాజులశెట్టి జ్ఞానప్రకాశం (స్వ) 381

మల్లవ అర్జున్ (కా.కా. వ్ర)- 372

వనకోటి శామ్యూల్ (అ. ఆ.) 306

అరవ వెంకటాచలం 205

మీదూరు ప్రకాశం 125

కేవలం 9 ఓట్ల మెజారిటీతో సర్వస్వతంత్రుడు జ్ఞానప్రకాశం గెల్చుకొన్నాడు.

9

మహమ్మద్ హైదర్ సాహెబ్ (అ. ఆ-గుఁరం) 669

మహమ్మద్ అబ్దుల్ కాదర్(కా.కా-వ్ర)304

షేక్ గులామ్ దస్తగిరి 53

పులి రామయ్య 44

365 ఓట్ల తేడాతో హైదర్ గెల్చాడు.


10

దివుకుల వెంకటవరసింహం(కా.కా.వ్ర)859

వేగూరి వెంకటప్పయ్య (అ.ఆ.) 731

128 ఓట్ల తేడాతో సి. వి. వరసింహం అంతదూరంవెళ్లినా మన విజయాన్నే పొందాడు.

—కొరవ 7 వ పేజీలో



మనుమల నిమ్నోన్నతాలకు ఒక మచ్చుతునక

1937 ఏప్రెల్‌లో మద్రాసులో జరిగిన రాష్ట్ర మునిసిపల్ ఛేర్మెన్ల మహాసభకు హాజరైన నెల్లూరు ఛేర్మెఁ ఏ. సి.—హిందూపురం ఛేర్మెఁ శ్రీ కట్టా వెంకటశేషయ్యశెట్టి. (ఫోటో: శ్రీ కె. రామలింగారెడ్డి సౌజన్యంతో.)



విజయవర్తమానం విన్నతర్వాత ఓటర్లకు నిందుగా నమస్కరిస్తున్న శ్రీ కలవకూరు వెంకటరెడ్డి. వుత్తకౌన్సిలర్ పదవికే యింతపెద్ద దణ్ణం పెడుతున్న కె. వి. ఆర్. ఛేర్మెఁవంటి పెద్దపదవులు లభించే అదృష్టం కలిగినపుడు ఇంకెంతపెద్ద నమస్కారం పెడతాడోగదా!



24వ వార్డులో గెల్చిన శ్రీ మహమ్మద్ అహ్మద్ బాషా

PHILIPS

చూడచక్కని రేడియో విని సంతోషించండి



ఫిలిప్స్ ట్రాన్సిస్టరు పోర్టబుల్

మోడలు 15 RL 378

రూ 365 లు

పాళ్ళులు అదనము.

అధరైజ్డ్ డీలర్సు:

సాయినాథ అండ్ కో.,

ట్రంకురోడ్డు (ఫోఁ: 78) నెల్లూరు.

నెల్లూరు ఫలితాలు

(4వ పేజీకొరవ)

11
అనరలు

వాకదర్ల వీరయ్య (అ.అ)	689
మూలీకృష్ణమూర్తి (రై. క. వ)	526
డాకవరం గురువాదం	218
పొద్దుకూరు శ్రీనివాసులు	149
ఇట్టా శ్రీనివాసులు	129

163 ఓట్లశేడాతో వీరయ్యగారు గెల్చారు.

రిజర్వుడు

దేవరకొండ వెంకయ్య (వ)	938
ఉప్పలపాటి వీరరాఘవులు (అ అ)	753

అనరల్ స్థానంలో అ. అ. గెలిస్తే యిక్కడ 185 శేడాతో వ అ. వెంకయ్య గెల్చారు.

12
అనరల్

షేక్ అబ్దుల్‌రవూఫ్ (అ. అ)	870
వి. వి. కి దేవరాజు(రై క. వ)	387
ఒజ్జిన సుబ్రహ్మణ్యం	317
మోటా చలమయ్య	146
పేరూరి వెంకటశేషయ్య	54
డాకవరం బుజ్జయ్య	11

483 ఓట్ల శేడాతో అబ్దుల్‌రవూఫ్ గెల్చారు.

రిజర్వుడు

అంబూరు శేషయ్య (అ. అ)	1053
పి. సుబ్రహ్మణ్యం	707

346 ఓట్ల శేడాతో అంబూరు శేషయ్య గెల్చారు.

13
అనరల్

రాయవూడి దేవదానం (వ)	663
రాయవు పెదచెంగయ్య (అ.అ.)	520
మీదూరు రాజారావు	180

143 ఓట్ల శేడాతో దేవదానం గెల్చి సాధించుకున్నాడు.

రిజర్వుడు

తేరే రాయప్ప (రై. క. వ)	729
ఇంగిరాల రంగయ్య (అ. అ.)	631

98 ఓట్ల శేడాతో రాయప్ప గెల్చాడు.

14

డాక్టరు కె. ఈశ్వరయ్య (అ.అ.)	857
ఎం. రామమూర్తి	411
నోముల అదినారాయణ (రై. క. వ్య)	356

ఇద్దరికీ కల్సి వచ్చినవోట్లకన్న ఎక్కువే సంపాదించుకొని 448 ఓట్ల శేడాతో డాక్టరుగారు పెద్దగాగెల్చారు.

15

అనం వెంకటరెడ్డి (అ. అ.)	672
ఎం. రామచంద్రయ్య (రై.క.వ.)	97

575 ఓట్లశేడాతో అనుకున్నట్లే అనం వెంకన్న గెల్చారు.

G. E. C.

"ఆస్రమ్" బల్బులు, లైట్లు, జి. ఇ. సి. రేడియోలు, ట్రాన్సిస్టర్లు, మోటార్లు, ఎక్సైడ్ బ్యాటరీలు వగైరాలకు

నెల్లూరు జిల్లాకు అధికృత విజంబ్యుటర్:

రావు అండ్ గుప్తా

ట్రంకురోడ్డు – నెల్లూరు

జిల్లాఅంతటా సబ్ డీలర్సు కావలెను.

ఫోన్: 421.

16

వేలూరు మస్తానయ్య (అ.అ)	806
వేలూరు సుబ్బరాయుడు (వ)	762

44 ఓట్లశేడాతో అనంకార్యర్థే గెల్చారు అశ్చర్యకరంగా.

17

కె. మారుతీప్రసాద్ (వ)	428
గుండాల బుజ్జిరెడ్డి (అ.అ.)	337
పి. వి. వరదయ్య	16

91 ఓట్ల శేడాతో మారుతీప్రసాద్ గెల్చాడు.

18

షేక్ అబ్దుల్ ఖుద్దూస్ (అ. అ)	818
అబ్దుల్ లతీఫ్‌ఖాన్ (వ)	733

85 ఓట్ల శేడాతో ఖుద్దూస్ గెల్చాడు.

సంతాప సభలు–అన్నదానాలు

పి సి. మృతికి, సంతాపంగా వర్ధమాన సమాజం ఆధ్వర్యాన 30 శేది సా. 5-30 గంటలకు వూరమందిరంలో సభ జరుగుతుందని కార్యదర్శి శ్రీ తిరువతిరెడ్డి ప్రకటిస్తున్నారు.

అర్ధరాత్రి 9 గంటలకు రమణవిలాస్ ఎదురుగా కళాకారుల వక్షంగా సానుభూతిసభ; వీ. సి. ఆత్మశాంతికై బొమ్మరాజు శేషగిరి భాగవతారు గారి హరికథా కాలక్షేపం వుంటాయని తెలియజేస్తున్నారు.

వీ. సి. నృత్యార్థం 30 శేది ఉ. 10 గంటలకు రమణవిలాస్‌వద్ద కావుపీధిలో హోటల్ అసోషియేషన్‌వారు పేదలకు అన్నదానం జరువుతారని అధ్యక్షుడు శ్రీ చెంచురెడ్డి తెల్పుతున్నారు.

1 శేది వుదయం నెల్లూరుపింటర్సు అసోషియేషన్‌వారుకూడా కమకార్యాలయ భవనంలో అన్నదానం జరువుతారట.

19
అనరల్

వుట్టా బలరామరెడ్డి (అ. అ)	1078
ఆర్. ఎల్. రెడ్డి (వ)	392
పి. రామారావు	106
డి. వెంకటరత్నం	83
పి. వి. చలం	66

686ఓట్ల శేడాతో వుట్టా బలరామరెడ్డి ధంకాబజాయించి గెల్చాడు.

రిజర్వుడు

వవ్వేటి విమలమ్మ (అ. అ)	1000
వేములపాటి కామేశ్వరి	542
వి. నిర్మలమ్మ	188

458 ఓట్ల శేడాతో అనంతరామయ్య గారి భార్యను ఓడించి, విమలమ్మే గెల్చింది.

20

వుద్భలవల్లి రాజ్యలక్ష్మి (రై.క.-వ్య)	962
వ. గోపాలకృష్ణమూర్తి (అ. అ)	465
ఆ. సుబ్రహ్మణ్యశాస్త్రి	31

497 ఓట్ల శేడాతో న్యర్తీయ వుద్భల వల్లి రామచంద్రారెడ్డి నతీమణి రాజ్యలక్ష్మమ్మ గెల్చింది.

21
అనరల్

చుండి వెంకటసుబ్బారెడ్డి (అ. అ)	815
సి. వి. సుబ్బరామయ్య (రై. క.వ)	537
విన్సెంట్	112
కె. రమురామయ్య	50
సి. వి. రావు	71

278 ఓట్ల శేడాతో అనం అభ్యర్థి గెల్చారు.21(రిజర్వుడు) ఎన్నికజరగలేదు.

22

కలవకూరు వెంకరెడ్డి (అ. అ) (కె. వి. ఆర్)	1008
పి. వి. సుబ్బారెడ్డి (వ)	522

486 ఓట్ల శేడాతో కె. వి. ఆర్. పునరభయం సాధించాడు.

23

నూకు చంగన్న (అ.అ.)	337
కె. శ్రీరామచంద్రమూర్తి (అ. న)	298
షేక్ బాదర్ మొహిద్దీన్ (వ)	259
ఎన్ బాలాజీసింగు	200
కె. మొరకేశ్వర్లు	34

కేవలం 39 ఓట్ల శేడాతో 'పాతపంది కొక్కు' (చెడుఅర్థంతోకాదు) వెంగన్నే గెల్చాడు.

24

మహ్మద్ అహ్మద్‌భాషా (రెక్కభాషా) (అ. అ)	865
నయ్యద్ బషీర్ అహమ్మద్ (వ)	642

223 ఓట్ల శేడాతో రెక్కభాషాయే రణరంగం నుండి బయటవడ్డాడు.

25

గులాం నవర్ (వ)	593
నయ్యద్ అబ్దుల్‌హక్ (అ.అ)	508
వి. రంగయ్య	167
అబ్దుల్ సలాం	7
రజాక్ అలీ	6

85 ఓట్ల శేడాతో, నవర్ గెల్చాడు అశా అశించినట్లుగానే.

26

పోలు నారాయణరావు (అ.అ.)	985
ఎ. రాజసింహ (వ)	665
తుమ్మల వెంకట్రామరెడ్డి	68
పి. వి. శేషయ్య	19

320 ఓట్ల శేడాతో బాబూరావు అశించినట్లుగానే గెల్చాడు.

27

నయ్యద్ అబ్దుల్ బాదర్ (అ. అ)	569
చెంగల్పట్టు వీరాస్వామి (రై.క.వ)	337
ఎన్. కొళందవేలు	168

232 ఓట్ల శేడాతో అబ్దుల్ బాదర్ గెల్చారు. బుల్లా అనారోగ్యంతో వడక చెట్టాడట.

28

అరిగెల నారాయణ (రై క.వ)	961
వావూరు శ్రీనివాసులు (అ.అ.)	400

561 ఓట్ల మెజారిటీతో అరిగెల నారాయణ గెల్చాడు.

29
అనరల్

వీసుగ పట్టాభిరామరెడ్డి (అ.అ)	1671
వి. అవంతరామయ్య (రై.క.వ)	698

అనూహితమైన అత్యధిక మెజారిటీతో 973 ఓట్ల శేడాతో వీసుగ వట్టయ్యే గెల్చాడు.

రిజర్వుడు

గంటా అవులయ్య (అ.అ)	1334
వి. పావయ్య (వ్య)	636
అర్. అవయ్య	178
వి. నరసింహాలు	118
పి. పోలయ్య	79

698 ఓట్ల శేడాతో అనం అభ్యర్థి గెల్చాడు.

గూడూరు

(12వ పెజీకొరవ)

ఎన్. వి. కె. వర్గానికి చెందిన వెంకట్రామరెడ్డి, సిద్దయ్యనాయుడు వర్గానికి చెందిన నెల్లటూరు గౌస్ మొహిద్దీన్ (4వ వార్డు) గారల విజయం; రైట్ కమూనిస్టు నాయకుడు శ్రీ సి. సి. సుబ్బయ్య, పాత రాజకీయవాది శ్రీ ఐస్కా రామయ్య నాయుడుగారల ఓటమి ముఖ్యంగా పేర్కొనదగిన విశేషాలు.

4 వార్డులో ఓటు జరీదు వందవరకు పెరిగిందని వదంతి. ఆ వొక్కవార్డు ఎలక్షన్‌కే ఇరువర్గాలకు 60, 70 వేలైనా ఖర్చయి వుంటుందని అంచనా వేస్తున్నారు. దీనినిబట్టే ఆ వార్డు ఎంత 'ఫెన్షన్'లో వుండివుండవలెనో వూహించవచ్చు.

వార్డులవారీ ఓటింగు వివరాలు మరువారం.

ఒంగోలు

(12-వ పేజీకొరవ)

19

కొటాడు వెంకటరావు	487
శిరిగిరి పేరయ్య	475
కందిబొట్ల నత్యనారాయణశర్మ	39

20

కుందాల వెంకటేశ్వర్లు	617
పాతంశెట్టి రామకృష్ణయ్య	585
నాదంశెట్టి సుబ్రహ్మణ్యం	55
షేక్ బుడేసాహెబు	5

21
అనరల్

వాకా వెంకటస్వామిరెడ్డి	644
నిమ్మరాజు వెంకటప్ప	266
సింగరాజు లింగయ్య	81
దేసు సాంబశివరావు	44



వ్యష్టి సత్యాగ్రహంలో జైలుశిక్ష ననుభవించి విడుదలైన నాటి వీ. సి.

పోలారి శ్రీనివాసరావు	9
బోడే బాలయ్య	6

రిజర్వుడు

దానరి వెంకటేశ్వర్లు	714
వత్తల దినరామవులు	337
వత్తల దానయ్య	19



నెల్లూరు 3 వ వార్డులో 691 ఓట్ల మెజారిటీతో ఎన్నుకో బడిన శ్రీ బండి రమణారెడ్డి

•• శ్రద్ధాంజలి ••

ప్రజానాయకులు,

మా అసోసియేషన్ ప్రారంభకులు అయిన

శ్రీ వీ. సి. సుబ్బారెడ్డిగారి

అకాల మరణానికి చింతిస్తూ, వారికి శ్రద్ధాంజలిఘటిస్తూ, వారి ఆత్మకు శాంతిని ప్రసాదించవలసిందిగా భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాము.

నెల్లూరు హోటల్స్ అసోసియేషన్.

ఏ. సి. మరణానికి సంతాప విలాపాలు

(5 వ పేజీ తరువాయి)

కూర్మయ్య కన్నీరు

శ్రీ బి. బి. రాజా కాంగ్రెస్ ముఠా రాజకీయాలలో ఏ. సి. వ్యతిరేకి. అటువంటి రాజాగారు ఏ. సి. వ్యక్తిత్వాన్ని గూర్చి ఎంతచక్కగా చెప్పారో చూడండి- "నెయ్యానికి, కయ్యానికికూడా నరసుడు. ఆయనతో ఏదైనా సరదాగానే వుంటుంది. పదవికోసం ఆత్మగౌరవాన్ని చంపుకొనే మనిషి కాదు." బి. రామారావు గారన్నారు-"ఆయన హృదయంలో ఏముందేదో ముఖంలో, వాక్కులోకూడా అదే ప్రతిబింబించేది" మన శాసనసభ్యుడు శ్రీ రావిపాటి మహానంద "ప్రకాశంగారి తర్వాత ఏ. సి. అంతటి ప్రజానాయకుడు లేడు" అనిఅన్నారు. వేముల కూర్మయ్య గారు ఏ. సి. ఔదార్యాన్నిగూర్చిన ఒక చిన్న సంఘటన ప్రస్తావించారు- ముప్పయి ఐదు సంవత్సరాలనాడు నెల్లూరులో హరిజనహాస్టల్ నెలకొల్ప డానికి మాకెక్కడా స్థలం దొరకలేదు. ఏ. సి. వద్దకు పోయాము. ఆయన ఒక ఇల్లుయిచ్చారు. హరిజనహాస్టలుకు స్థలం యివ్వగల ఉదారత ఆరోజుల్లో మాకు మరెక్కడా కనుపించలేదు" అన్నారు కూర్మయ్య.

కూర్మయ్యగారు చెప్పింది అక్షరాల నిజం. మునిసిపల్ ఛెర్మెన్‌గా ఆయన ఆశ్రయించిన సంస్థలకు స్థలం యివ్వని సాదృశ్యంలేదు. మద్రాసు బస్టాండువద్ద వుండే హరిజన బాలికలహాస్టలు, కస్తూరి దేవి పారిశ్రామిక విద్యాలయం, రెడ్‌క్రాస్ ఇవన్నీ ఏ. సి. ఔదార్యానికి పాత్రమైనవే. పట్టాభిరామరెడ్డిగారి హరిజనహాస్టలుకు పార్కునే దానం చేసే కారణం చే, వారి ఔదార్యం ఎంత హద్దులులేనిదో గ్రహించవచ్చు. చాలమందికి తెలియదు. రాజకీయ బాధితుడుగా తనకొచ్చిన ఐదెకరాలను శ్రీ కస్తూరిదేవి విద్యాలయానికి దానం చేసేశారు. ఏ. సి. మంత్రియై, నెల్లూరుతో సాన్నిహిత్యం కోల్పోకుంటే, రాష్ట్ర-దేశ వ్యాపిత గుర్తింపు యింతగా వుండకపోతే పోయివుండవచ్చుగాని,స్థానికంగా మరింత గౌరవనీయుడు అయివుండేవాడేమో ననిపిస్తుంది.

ఇంకా ఎంతో మంది శాసనసభ్యులు ఏ. సి. ని గూర్చి ఎంతగానో హృదయం విప్పి మాట్లాడారు. ప్రదేశ్ కాంగ్రెస్‌సంఘం కూడా 25 తేది గాంధీభవన్‌లో సానుభూతి సభ జరిపింది. అధ్యక్షత వహించిన శ్రీ కాకాని వెంకటరత్నం ఏ. సి. ని దక్షుడుగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి బ్రహ్మానంద రెడ్డి ఒక కొత్త విషయాన్ని చెప్పారు- "మాకు అభిప్రాయభేదాలు వున్నప్పటికీ బాల్యంనుండివున్న స్నేహితంవల్ల, ఆయన వ్యక్తిత్వం పొందాతనంవల్ల, నేను ఏ.సి. ని మంత్రివర్గంలోకి తీసుకున్నాను" అన్నారు శ్రీ బ్రహ్మానందరెడ్డి. "ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, నిష్కళంక దేశభక్తుడు, ప్రజానమస్యల పరిష్కారంలో సమర్థుడు, పరిపాలనా దక్షుడు, హోంశాఖామంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారి మరణానికి ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుచున్నాము" అంటూ తీర్మానం ఆమోదించబడింది.

సంతాప సభలు

ఇక పెక్కు ప్రదేశాలనుండి సానుభూతి ప్రకటనలు, సంతాప సభల వార్తలు వచ్చాయి, వాటిని సంక్షిప్తంగా దిగువ ఇస్తున్నాము.

ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ సెంట్రల్ ల్యాండ్ మార్టిగేజ్ బ్యాంకి సభ్యులు, సిబ్బంది ఏ. సి. మరణానికి హృదయ పూర్వక సంతాపాన్ని తెలిపారు.

నెల్లూరు రోటరీక్లబ్బు సంస్థాపకసభ్యులు గాను, కొంతకాలం క్లబ్బు అధ్యక్షులుగాను కూడావుండి తమ సేవా కార్యక్రమాలకు ఎంతో అండగావుండిన ఏ. సి. మృతికి రోటరీక్లబ్బు సానుతాపాన్ని తెలిపింది.

నెల్లూరు జిల్లా మార్కెటింగ్ సొసైటీ-ప్రజానాయకులు, సహకారవేత్త, రెండు దశాబ్దాలపాటు సొసైటీ అధ్యక్షుడుగ వుండిన ఏ. సి. మరణానికి చింతిస్తూ; వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

23 తేది నెల్లూరు తిప్పరాజువారిసత్రం వద్ద శ్రీ గండవరపు హనుమారెడ్డి అధ్యక్షతన జరిగిన సంతాపసభలో శ్రీ ఇంద్రగంటి సుబ్రహ్మణ్యం, కె. రమణయ్య గారలు ఏ. సి. కి జోహార్లర్పిస్తూ ప్రసంగించారు. ఏ. సి. మరణ వార్తను 20 తేది 'నగరజ్యోతి' ద్వారా మొట్టమొదటగా ఇచ్చినవాడు శ్రీ ఇంద్రగంటి. 'గొప్ప విషాదవార్త' అనే శీర్షిక క్రింద ప్రకటించిన వార్తను ఏ. సి. మరణానికి కారణం క్యాన్సర్ కాదు; రాజకీయాలని ఒక వ్యాఖ్యనుకూడా జోడించాడు ఇంద్రగంటి.

నెల్లూరు రజకవీధిలోని మహాలక్ష్మమ్మ భజనమందిరం సభ్యులు సానుభూతిసభ జరిపారు. శ్రీ. కె. ఎస్. సుందరరాజారావు ఏ. సి. ని గూర్చి చక్కగా మాట్లాడారు. సదస్యులు నిలబడి ఏ. సి. ఆత్మ శాంతికై ధ్యానించారు.

ఏ. సి. మరణవార్త తెలియగానే కావలి లోని అన్ని స్కూళ్ళు, కాలేజి మూయబడినవి. అంగళ్లు తెరువలేదు. సాయంకాలం శ్రీ దేశభట్ల రంగయ్య అధ్యక్షతన సంతాప సభ జరిగింది. రెండు నిముషాలు నిలబడి ప్రియతమ నాయకునికి శ్రద్ధాంజలి ఘటించారు. గొట్టిపాటి సుబ్బులు నాయుడు, బూనం నరసారెడ్డి, వంటేరు వరదారెడ్డి, బి. బి. నరసింహాచార్యులు, కనుమళ్ల సుబ్బరామయ్య, ఎ. వెంకటేశ్వర్లు, నూనె సుబ్రహ్మణ్యం, వేమిరెడ్డి అయ్యపరెడ్డిప్రభృతులు ఏ. సి. ధైర్య స్థైర్య త్యాగ శీలాలను గూర్చి ప్రసంగించారు.

చిన్నచెరుకూరు హైస్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు సభజరిపి ఏ. సి. మృతికి విచారిస్తూ సంతాప తీర్మానం గావించారు.

జమ్మలమడకలో శ్రీ చెన్నాలొట్ల వెంకట్రామయ్య అధ్యక్షతన సభ జరిగింది. ఏ. సి. ఆత్మశాంతికి మౌనంగా ప్రార్థన జేశారు.

22 తేది తురిమెర్లపంచాయతీ శ్రీ కాకు శంకరయ్య అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిపి, జిల్లా నాయకమణి, నిష్కళంక దయార్ద్ర హృదయుడు శ్రీ ఏ. సి. మృతికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెల్పుతూ తీర్మానించింది.

ముత్తుకూరు కె. ఆర్. ఆర్. ఎం. రీడింగురూములో శ్రీ కె. సుందరరామిరెడ్డి అధ్యక్షతన సంతాపసభ జరిగింది. ఏ.సి. చిత్రపటావిష్కరణం, సంతాప తీర్మానం చేయబడినవి.



కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్‌తో ప్రదేశ్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షుడుగా శ్రీ ఏ. సి. స్వర్గీయ అల్లూరు సత్యనారాయణరాజు, పట్టాభిరామారావు, బ్రహ్మానందరెడ్డి, పిడతల రంగారెడ్డి ప్రభృతులుకూడా వున్నారు.



ఏ. సి. కి వ్యవసాయం అంటే ఆసక్తి, తీరికున్నప్పుడు స్వయంగా సేద్యపు పనులు చూచుకునేవారు, పూలమొక్కల పెంపకంకూడా ఆయనకు అభిమాన విషయం. బ్రహ్మానందరెడ్డితో సంఘర్షణ వచ్చినపుడు, మంత్రిత్వం నుండి బయటపడవలసివస్తే, రాజుపాళెంలో ఒక కుటీరం నిర్మించుకొని ప్రశాంతంగా కాలంగడపాలని సంకల్పించారు. తోటను చదరపెట్టించి, దానికి నీటివసతి కూడా కల్గించుకున్నారు. ప్రశాంత జీవితావకాశం ఆయనకు లభ్యం కాలే దనుకోండి! తన పెరటిలోని టెంకాయచెట్టువద్ద అచ్చం రైతుగా దర్శనం యిస్తున్న ఏ. సి.

వారం....వారం

(3 వ పేజీ తరువాయి)

గంగా రైటిస్టుపార్టీ ప్రకటించింది.

ఈ స్థితిలో – చైనా అపాయం మళ్ళీ కన్పిస్తూవుండేటప్పుడు– మార్క్సిస్టు పార్టీపై నిషేధంవస్తే మనం ఆశ్చర్యపడ నక్కరలేదు.

ఇక శివసేనాధిపతి పల్కిన 'మహారాష్ట్ర' వాదాన్ని పురస్కరించుకుని భాషా ప్రయుక్త రాష్ట్ర విభజనపై రాజాజీ విరుచుక పడినారు. Too late. ఇంత ఆలస్యంగా చేసే యిటువంటి వ్యాఖ్యలకు హద్దెక్కడ?

మజహబ్ నహీం సిఖాతా ఆపస్‌మె బైర్ (వైర్) రఖ్‌నా– జగడమాడవలసిందని మతం చెప్పలేదని ఇక్బాల్ గానంచేశాడు. కాని ఆ మజహబ్ పేరిట ఏం జరిగిందో మనం అనుభవించాము. అందువలన మజహబ్‌లోనే దోషం వున్నదనగలమా? అట్లే భాషా రాష్ట్ర విభజన వచ్చిన తర్వాత కలహాలనేకంవచ్చినవి గనక అట్టి విభజనలోనే దోషంవుందని అనగలమా? ఆ విభజన కాకుంటే ఇంకెన్ని కలహాలు వచ్చేవో?

, , ,

శివసేనకు దూరమైన యస్. కె. పాటిల్ మైసూర్‌లో అవతరించబోతున్నాడు. శివసేనపై జలింగప్ప ఈపాటికే యుద్ధం ప్రకటించాడు. ఈ విధంగా శివసేన విరోధులిద్దరు ఏకం అవుతున్నారు. వీరు మాజీ సిండికేట్ సభ్యులు. ఈ సిండికేట్ బంగాళీనేత పతనం పూర్తి అవుతున్నది. బొంబైనేత పాటిల్ మళ్ళీ ఉబికితే చవాన్ జాగ్రత్తపడవలసివుంటుందని అంటున్నారు.

పాటిల్ ఈసారి విజృంభించావంటే, కాంగ్రెస్‌సంస్థ బ్రద్దలై, పాటిల్ బృంద మంతావచ్చి స్వతంత్రపార్టీలో కలియడం అసంభావంకాదని అంటున్నారు. కాంగ్రెస్ లోని సోషలిస్టు బృందం దేశంలోని మిగిలిన సోషలిస్టు బృందాలతో కలిసిపోకతప్పదని అంటున్నారు.

ఈలోగా దేశంలో మధ్యంతరంగా రాష్ట్రాలలో, కేంద్రంలో ఎన్నికలు రాకుండేగదా! చాలా రాష్ట్రాలు, కాంగ్రెస్ కేంద్రం క్లిష్టపరిస్థితినే ఎదుర్కొంటున్నది.

, , ,

దౌర్గ్లస్థానం ఎవరికిస్తారు?చినికేతునికా, పాత కృష్ణయ్యకా? ఇద్దరిలో ఎవరికిచ్చినా దేశానికి వచ్చేపచ్చే పరిణామం రాదు. ఒకడు తగడు, రెండవవాడు అహంకారి. ఒకరిపై ఈపరకే ఈర్ష్య, అసూయ కాంగ్రెస్ వర్గాలలో చాలావున్నవి.

జగజీవనరామ్ శాఖను మార్చితెచ్చినా దేశం మెచ్చబోదు. వెతికితేగాని సరియైన మనిషి దొరకడు. సర్వసమర్థులు ఇద్దరే వున్నారు కాబినెట్‌లో– వి. కె. ఆర్. వి. రావ్, చవాన్; మళ్లీమాట్లాడితే ముగ్గురు, అశోకమెహతాతోనహా. చవాన్ మినహా మిగిలిన యిద్దరికి యిచ్చిన శాఖలేమంత గొప్పవికావు. కాని మన ప్రధానమంత్రి అన్వేషణ ఫలితం ఏమవునో?

పంచాంగం

వర్షం

యోగావయోగవర్ష ప్రతిబంధకం కలుగుచున్నది. సెప్టెంబరు 28 తేదీనుండి అక్టోబరు 3 తేదీలోగా వర్షంకురవవలెను.

హస్తకార్తె

సెప్టెంబరు 27 తేది రాత్రి 9-54 గంటలకు హస్తకార్తె ప్రవేశించింది.

అక్టోబరు మహాలయపక్ష నివృత్తి.

అక్టోబరు 4 తేదీన నవరాత్రారంభం.


సెప్టెంబరు తిథి

30 శని ఏకాదశి ఉ. 9-35 గం.వ

అక్టోబరు తిథులు

1 ఆది	ద్వాదశి	ఉ.	8-23 ,,
2 సోమ	త్రయోదశి	ఉ.	6-52 ,,
	చతుర్దశి	తె.	5-03 ,,
3 మంగళ	అమావాస్య	రా.	2-46 ,,
4 బుధ	ఆశ్వయుజ		
	శుద్ధ పాడ్యమి	రా.	12-17 ,,
5 గురు	విదియ	రా.	9-41 ,,
6 శుక్ర	తదియ	రా.	7 05 ,,

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.



*** మా మద్రాసు సినీవిలేఖరి ***

★ ఆదుర్తి సుబ్బారావుగారుకూడా డబ్బింగ్‌చిత్రాలమీద మోజుపడాలా?

★ బెంగాలినుంచి తెలుగు, తెలుగునుండి హిందీ–గూఢచారి 116

★ హిందీచిత్రానికి గిడుతూరి దర్శకత్వం

★ జెమినీవారి హిందీచిత్రంలో ముగ్గురు తెలుగుతారామణులు

★ ఒక అభూత కల్పనాకథ 'దేవకన్య'

మళ్ళీ డబ్బింగ్‌చిత్రాల జోరు

ఈవేళ మళ్ళీ డబ్బింగుచిత్రాల జోరు ఎక్కువైంది. కె. ఎన్. గోపాలకృష్ణ చిత్రం ఒకటి 'ముప్పు పాప' పేరుతో, మరొకటి 'అనుమానం-పెనుభూతం' పేరుతో వస్తున్నాయి. శ్రీ ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వంచేసిన మరొక అరవ చిత్రం 'అంతులేని హంతకుడు' పేర వస్తోంది. కొద్దిపాటి ఆర్థికస్తోమతగల నిర్మాతలు అలా డబ్బింగుచిత్రాలపై మోజువడడంకన్న, చిన్నతారలతో స్వంత చిత్రమేతీస్తే బావుంటుంది. ఎం. జి. ఆర్., శివాజీలున్నా డబ్బింగుడబ్బింగే. కొత్త తారలుఅయినా, మౌలికచిత్రం మౌలికమే.

నహత–డూండీ–ఫర్ట్

విజయలక్ష్మిపిక్చర్స్‌వారి హిందీచిత్రం ఫర్ట్ (గూఢచారి 116) అక్టోబరులో 50 కేంద్రాలలో విడుదల అవుతోంది. మద్రాసులో తయారైన తొలి హిందీ అపరాధ పరిశోధక చిత్రంయిది. ఇందులో మన కాంచన ప్రధానపాత్ర ధరించింది.

రికార్డుబ్రేక్ నిర్మాణం

ఈ నాడు మద్రాసులో గానీ, హైదరాబాదులో గాని మొత్తం మీద నూరుచిత్రాలు నిర్మాణదశలో ఉన్నాయంటే ఆశ్చర్యంగా ఉంటుంది. కాని ఇది నిజం!

హిందీచిత్ర దర్శకుడుగా శ్రీ గిడుతూరి సూర్యం

తారకేశ్వరి చిత్రాలయావారు శ్రీ వెంకేశ్వర సినీటోన్ స్టూడియో లో నిర్మాణం ప్రారంభిస్తున్న 'వూల్ బార్ కంపే' హిందీచిత్రానికి శ్రీ గిడుతూరి సూర్యం దర్శకత్వం వహిస్తారు.

శ్రీ సూర్యం మాస్కోలో కొంతకాలం అసిస్టెంటు డైరెక్టరుగా శిక్షణపొంది వచ్చారు. తెలుగులో నంగీతలక్ష్మి డైరెక్టు చేశారు. ఇవ్వాడు పి. ఎన్. ఆర్. పిక్చర్స్ వారి 'రణభేరి' కి దర్శకత్వం వహిస్తున్నారు.

హిందీచిత్రంలో నంజయ్, ఆమ్ము న, విపిన్ నటిస్తున్నారు.

హిందీ భాషావిజయంలో జానకి, జయంతి, కాంచన

జెమినివారు 'రంగుల' నిర్మిస్తున్న 'భాషావిజయం'లో జానకి బుక్ అయింది. జయంతి, కాంచనకూడా నటిస్తారట. అదేకథ తెలుగులో తీస్తున్నారు. అందులో కూడా జానకి నటిస్తున్నది.

దేవకన్య

రాయచిత్రవారు ఒక అద్భుతకల్పనా కథను 'దేవకన్య'గా నిర్మిస్తున్నారు. ఇటీవల బి. వి. రాజు నంగీతంకూర్చిన రెండు పాటలుభరణిలోరికార్డుఅయ్యాయి. పీటూరి వ్రాసిన 'ఎదో ఏలదింది' అనే పాటను హంటసాల,సుశీలపాడారు,దీనిని కాంచన, కాంతారావుపై చిత్రీకరిస్తారు. 'వూలు కొంటావా' అనే కొసరాజు పాటను సుశీల పాడింది. వూలబ్బి 'కాంచన'పై దీనిని చిత్రీకరిస్తారు.

కథ, మాటలు: పీటూరి; దర్శకుడు: హేమాంబరధరరావు. ఈచిత్రం సెప్టెంబరు 21న ఫిలింసెంటర్‌లో ముహూర్తం జరుపుకున్నది. నటవర్గం: కాంతారావు, కాంచన, నాగయ్య, హేమలత, బాలకృష్ణ, త్యాగరాజు, ప్రభాకరరెడ్డి

హిందీలో 'చివరకుమిగిలేది'

గీతాంజలి పతాకంక్రింద హేమంత కుమార్ 'చివరకు మిగిలేది' చిత్రాన్ని హిందీలో నిర్మిస్తారు. దీని అసలు కథ 'దీప్ జలేజాయే' అనే బెంగాలీసినిమా. అందులో సుచిత్రాసేన నటించింది. శ్రీ రామినీడు దానినే తెలుగులో 'చివరకు మిగిలేది'గా తయారుచేశారు.

దేవయాని

నాగదుర్గా ప్రొడక్షన్స్‌వారి 'దేవయాని' ప్రారంభోత్సవం ఇటీవల జరిగింది. శ్రీ సి. నారాయణరెడ్డి వ్రాసిన ఒక పాటను పి. సుశీల పాడగా రికార్డుచేశారు. అరుణాచలంలో మాటింగు జరుగుతున్న ఈ కథ 'దేవయాని' లో శోభన్‌బాబు, రాజశ్రీ, భూపాల ప్రధాన పాత్రధారులు.

మాటలు: ఆదార్య ఆత్రేయ
సార్వభౌమ దర్శకుడు.

స్వయంప్రకాశంగలతార బి. ఎస్.

నిర్మాతచిత్రాలలో శ్రీ బి. ఎస్. గారి 'రంగులరాట్నం'ఆంధ్రదేశ్‌లో ఉత్తమ చిత్రంగాను, కేంద్రం జరిపిన పరిశీలనలో ఉత్తమప్రాంతీయ చిత్రంగానుఎన్నికైంది. శ్రీ బి. ఎస్. రెడ్డిగారి సాధనాతవస్తు, మాయనిమమకారం, పటుతరదీక్ష, అవిరామకృషి, అన్నిటినీమించి వారి కళా నైతికవిలువలు గమనించతగ్గవి. అయన సినీవిభంలో స్వయంప్రకాశంగల 'తార'. దానిప్రకాశం చిరంగా, చిరంజీవులను ప్రభావితుల్నిచేస్తుంది. బి. ఎస్. చిత్రాలలో అడంబరం, అట్టహాసం వుండదు. కొట్టినపిండిలో వారు రొట్టెలుచేయరు. కాని అయనచిత్రాలు విజ్ఞుల, వివేకుల మన్ననలకు ఎప్పుడూ పాత్రమవుతూ వుంటాయి. కథను ఎన్నుకోవడంలో, దాన్ని రూపొందించడంలో అయన ప్రత్యేకత ఎప్పుడూ కనిపిస్తుంది. స్వర్గసీమ, పోతన, వేమన, మల్లీశ్వరి, రంగులరాట్నం అన్నీ మచ్చుతునకలే. అయన చిత్రాలు జాతికే గర్వకారణాలు. కళా, నైతిక మర్యాదంకు దర్పణాలు. వారినిచూస్తేనే హుందాగా కనిపిస్తారు. విలువలపై శ్రీ బి. ఎస్. విలువైనమాటలు:

'ఈస్థటిక్స్'అనేమాటకుకళాత్మికతలు, విలువలు, మర్యాదలు అని విశేషార్థంతో చెప్పవచ్చు. ఈ విలువలు ప్రతిమనిషికి, అతని మానసిక వికారాలనుబట్టి మారుతూ వుంటాయి. ప్రజాభిప్రాయంఅంటే, ప్రజల అభిరుచి; అదే పబ్లిక్ సైకాలజీ ఎప్పుడూ కాలంతో పాటు మారుతూవుంటుంది. కారణం అనేకానేకం, కనుక కళాభిరుచులు, నైతికమర్యాదలు–అనేదానికి, పబ్లిక్‌సైకాలజీ అనేదానికి ముడివేయడం, ఎప్పటికప్పుడు కష్టంఅవుతూనేవుంటుంది.

సౌందర్యాన్ని అస్వాదించడం-కృతిమ సౌందర్యమే కానిండి-అంతే వ్యక్తి తత్వాన్ని అవగాహన చేసుకోవడం. అందుకే ప్రతివ్యక్తి వరిది మారుతుంది-ఒకరికి యిష్టమైంది మరొకరికి యిష్టం కాకపోవచ్చు. 'అందం' అనేమాట కంటికి కనిపించేవాటికే పరిమితం. కాని అభిరుచి; సౌందర్యదృష్టికి భావంకూడా తోడవుతుంది చెవికి యింపుగా వీణ చేసే గీతం ప్రేరణ కలిగిస్తుంది ఒకపద్యం పదిమందివుడు, పాటవిన్నవుడు, దానిలోని గంభీరార్థం మనమననుకు, హృదయానికి పడుతుంది;'ఓహో' అంటాం. అంతే మనో

—కొరవ 10 వ పేజీలో



"శ్రీ జన్మ" లో రాజశ్రీ

నటించని నటికి లక్ష!

నాగిరెడ్డిగారి తొలి హిందీచిత్రం పూర్తయినాలలో వైజయంతీమాలను బుక్ చేసుకోవడం, కొంత భాగం తీయడం, ఆ తీసిన భాగాన్ని మూలపారేసి, అమెస్థానే వహీదాను బుక్ చేసుకోవడం నిన్నీ జగమెరిగిన సత్యం. అమెను తీసివేయడానికి కారణం దిలీప్‌కుమార్ అనీ, అంతవరకు అన్యోన్యంగా ఉంటున్న దిలీప్, వైజయంతి జంట మనస్పర్థలు కారణమని రెండాయి వర్గాల అభిప్రాయం. ఏమైనా, వైజయంతీమాలకు శ్రీ నాగిరెడ్డి తనచిత్రంలో ఉద్వాసన చెప్పాడు. తప్పు తనదికాదు కనకనే ఆమె వెస్టర్న్ ఇండియా సినీ ఎంప్లాయీస్ యూనియన్‌కు ఫిర్యాదు చేసింది. వారు శ్రీ నాగిరెడ్డిగారితో మంతనాలు జరిపి, వ్యవహారం పరిష్కారం చేశారు. ఇప్పటికి ఆ యూనియన్ ద్వారా శ్రీ నాగిరెడ్డిగారు లక్ష రూపాయలు వైజయంతీమాలకు అందజేశారు.



"రహస్యం" లో నాగేశ్వరరావు, సరోజాదేవి

★ ప్రశ్నోత్తరావళి ★

ఎం. వెంకయ్య బ్రాహ్మణకోడూరు

ప్ర: నేను హిందూ యువకుడను, నన్ను ప్రేమించిన స్త్రీ క్రైస్తవ యువతి....

జ: మొదలు ఈ ప్రేమాయణాలు వినలేక విసుగేస్తోంది మహాశయా! అంతగా ప్రేమిస్తే, దాన్ని బహిర్గతం చేసుకోవడం ఎందుకు....

మోహనరావు వెంకటాచలం

ప్ర: ప్రతి హృదయంలో 'సినిమా' అన్న మూడు అక్షరాలు నిండివున్నాయి. ఎందేత?

జ: 'సిగ్గు, నీతి, మానం' వదిలిన వారు సి. ని. మా. వారని సి. ఎస్. ఆర్. గారు చెప్పారు.

వెంకటసుబ్బయ్య ములుమూడి

ప్ర: కొన్ని చిత్రాలకు 'ఏ' గుర్తు వేస్తారు ఎందేత?

జ: సెన్సార్‌వారు 'ఎ' గుర్తువేస్తే 'అడల్ట్ సర్టిఫికేట్' యిచ్చినట్లు. అంటే పెద్దలకు మాత్రమే అది పరిమితం. 'యు' గుర్తు వేస్తే, యూనివర్సల్–అందరూ చూడవచ్చు.

సి. సి. రెడ్డి చేజర్ల

ప్ర: సినీనటులలో అందమైన (దిక్కిలి) నటుని తెలుపుతారా?

జ: వాళ్ళు మగవారు అందంగాకనిపించరు.

పి. రాజగోపాలరావు పామర్రు

ప్ర: 'జమీందారైతు'లో సినిమాకు సంబంధించిన వ్యానములు వ్రాయుటకు మీ అనుమతి పొందవలెనా? లేక 'జమీందారైతు' నంపాదకులదా?

జ: బహిరంగా నంపాదకులదే. అందులో నందేహం ఎందుకు?

టి. లక్ష్మీనారాయణచౌదరి తూమాటివాటిపాళెం

ప్ర: బి. గోపాలకృష్ణ అనే సినీ యాక్టర్ ప్రస్తుతము ఏ సినిమాలలో నటిస్తున్నాడో?

జ: ఏం, మనకేమైనా బంధువా, అంత అప్యాయంగా అడిగారు? అయినగార్ని లోగడ ఏ చిత్రంలోనైనా చూచారా! అయన నటించే ఏ స్టెకచిత్రం 'వీరపూజ' బయటపడకుండానే సినీయాక్టర్ ముద్ర వేసే సాహసం మాకులేదు.

కె. సోమయ్య గూడూరు

ప్ర: ప్రస్తుతం అక్కినేని నాగేశ్వరరావు నటిస్తున్న చిత్రములన్నీ ఘోర పరాజయం పొందుతున్నది. దానికి బద్ధులెవరు?

జ: ఇంకెవరు....మీరే!

కె. మాధవరావు నెల్లూరు

ప్ర: నేను ఒక మంచికథను వ్రాశాను. నేనే నిర్మాతగా వుండి చిత్రం తీయాలనుకుంటున్నారు. ఎలా?

జ: లక్షలు పోయినా పరవాలేదు అనుకునే వారిని పట్టండి.

ఎన్. పి. రెడ్డి

ప్ర: ప్రతిసినిమాలోనూ హీరోయిన్ హీరోనే ప్రేమిస్తుంది. విలన్‌ను ప్రేమించదు ఎందేత?

జ: కామెరామాండు హీరోనే ప్రేమిస్తున్నట్లు నటిస్తుంది.

చినమాల్యాద్రి రాజుపాళెం

ప్ర: ఇప్పుడు మనదేశములో ఎక్కువగా వున్ననినున్న ఏది?

జ: రాజకీయాలు.

—కొరవ 10వ పేజీలో

ప్రశ్నలు పంపవలసిన చిరునామా
★
Zamin Ryot - Cinema Correspondent,
12 B-Subba Reddy St.,
MADRAS-33.
దయచేసి అడ్రసు ఇంగ్లీషులో వ్రాయ ప్రార్థన
★ప్రశ్నలను నెచ్చాయకపంపరాదు.

కుష్ఠు-బొల్లి
నర్వసేహపాడంకు దివ్యౌషధము.
రెడ్డి అండ్ కో., (Regd)
H. O.
గోపాలపురం - తూ. గో. జిల్లా.
——— బ్రాంచీలు: ———
ట్రంకురోడ్డు - నెల్లూరు.
వేలుమొదలియార్ వర్క్‌షాపువుప్రక్కన

ఆళ్లగడ్డ డి॥ ము॥ కోర్టులో

S. C. 19 of 55 E. P. 20 of 57

తంమడిపి శీతారామయ్య —వాది.
సిహ్మాద్రి పాములేటి —ప్రతివాది.

పైనెంబరులోని వ్రతివాది తాలూకు షెడ్యూలుదాఅలా స్థిరాస్తులను యాలము నకు తేబడి యాలంవాయిదా 25-10-67 తేదికి యుంటున్నది. నవాలుదార్లు యెవ రైనయున్న యెడల పై తేదీన పైకోర్టులో హాజరై నవాలుపాడవచ్చును అని తెలువడ మైనది.

షెడ్యూలు: కర్నూలు డి॥ ఆళ్లగడ్డ సబ్ డి॥ ఆళ్లగడ్డ తాలూకా యల్లవొత్తు గ్రామం పొలములోని స్థిరాస్తి.

1. న. వు. నె 68 రుప్రై య 8-78ట్టు శిస్తు రూ 17-22 ల[తూ]గొబెవుమావతి గుడిసె నాగన్న వగైరాల భూములు [వ] మాదిగె నరిశిగాడు వురఫ్ దుబ్బోడు [ఉ] బీరం ఈశ్వరరెడ్డి వగైరాలు [ద] వర్కాకు రస్తా.

2. న దరు సబ్ డి. లో చేరిన ఆళ్ల గడ్డ తాలూకా కోలకొండ గ్రామంలోని ఆస్తి. న. వు నె 516/1 రుప్రై ఎ 1-41 ట్టు [తూ] నర్వే నె 518 రు భూమా దిన్నమ్మ వగైరా చేను [వ] నె 590 రు భూమా వెంకటనరనన్న నర్సి రె డ్డి చేను [ఉ] నె 516/2 రు భూమా బుడ్డావక్కిరెడ్డి చేను [ద] నె 516/1 రులోని భాగం భూమా వెంకటరెడ్డి వగైరాలచేను.

3. న.వు నె 491 రుపూర్తి ఎ 2-79 ట్టు శిస్తులేదు. ఈ ఆస్తులను వ్రతివాది నంద్యాల ల్యాండు మ్యార్టుగేజిద్యాంపిలో లోను నె 423 రుగా వుంచబడిన రూ 1630 లకు తనఖాకులోబరది చేలం చేయించవలెను. నదరు కోటకొండ గ్రామం పొలంలోని ఆస్తి.

4. న. వు. నె 513 రుప్రై య 2-75ట్టు శిస్తు రూ 5-80 లు [తూ] 511 వాగు పోరంబోకు [వ] 514 ఉప్పల చంద్రయ్య [ఉ] 513 పై గు ద్దేటి మహానంది [ద] 517 కీలం దిన్నయిశ్వరమ్మ వగైరాల చేను. ఈ ఆస్తులను చేలం చేయించవలెను.

—ఏ. శేషగిరిరావు, వాది ఆడ్వకేటు.



ఏ. సి. నిర్యాణం- కవుల కుసుమాంజలులు

(4 వ పేజీ కొరవ)

నెల్లూరువెలుగు ఆరిపోయింది!

గుర్రాల రమణయ్య

కార్యతారుడు మంది మనసున్నవాడు
సింహపురిపౌరుడా మంత్రి పి సి మనల
కస్నిటిలోముంది వెళ్లిపోయాడా?
నెల్లూరులో వెలుగు ఆరిపోయిందా?

నెల్లూరుప్రజలలో నిలచిపోయిననీవు
పిసి నుబ్బారెడ్డి నీకునీవేసాటి
నీడాడలోనీడలో నడది రాలోవుకాలమును
అతిదారచక్యాన నడువు నాయకుడేడి?

నెల్లూరువులియని పేరుగాంచిననీవు
పేరునిలబెట్టగల నాయకునిచూపకే
దుఃఖసాగరమందు ముంచివెళ్లావా?
పినాటికీయింక నీవుకనిపించవా?

శ్రద్ధాంజలియిదియె పీసి నుబ్బారెడ్డి
ఆత్మశాంతినినీకు కలిగించమనినేను
భగవంతునిదియె ప్రార్థించుచున్నాను
యింతకన్నాచేయ గలిగిందిపీముంది?

స్తుతిపాత్రుడు

వేదగిరి

వేంకటనరసింహరాయశర్మ

స్తుతిపాత్రుడైన నదివుడు
మతిమంతుడు త్యాగశీలి మాన్యతముండై
క్షితితలము వీడిపోవగ
గతియిక నెల్లూరునకును గలదేయరయన్

అతులిత పుణ్యమూర్తి నుదిశాల
మనస్కుడు మండలంబునన్
ఘతురుడు రాజకీయముల సార
మెఱిగిన ప్రౌఢ; ధీరుడై
అతులిత మంత్రివర్యుడని
ఆర్యజనావళి మెచ్చలందుచున్
పితరునిమాడ్కి వీదలను
పెంచిన నాయకు డస్తమించెనా!

మేటితార

బి. ఆదాము

అస్తమించెనుగదా! అంధ్రపాలనయందు
బలముగల్గిన నొక్క-ధాన్యకుండు!
రాలి పోయెనుగదా! రాజకీయము నందు
మెరుపుగల్గిన నొక్క-మేటితార!
తొలగిపోయెనుగదా! కాలచక్రములోన
యిబిడియుండిన నొక్క-ఇనువటీల!
అరిపోయెనుగదా! అంధ్రవీరులలోని
కరుణగల్గిన నొక్క-కాంతివెన్నె!
మంత్రి'నుబ్బారెడ్డి'- మరణవార్తకు
అంధ్రపౌరులంత- అదరిపోయి
అమరజీవిగాథ- అంధ్రరాష్ట్రములోన
అంతమౌనా? తల్లి- అంధ్రమాత.

కలంకై వారాలు

(4 వ పేజీకొరవ)

నన్నహతునిచేసింది, అనేకులను భయ భ్రాంతులుగాకూడా చేసింది. ఎందరికి ఇది ఇష్టమైనదో, మరెందరికి కష్టమైనదో, ఎవరు ఎక్కువమందో చెప్పలేము. ఎవరు ఏమనుకున్నా అయన అంతఃకరణ అదే కాలను శిరసావహించేవారనడంమట్టుకు నిస్సంశేపం.

"రాజకీయంగా అయనకు అశలు ఆశయాలు లేకపోలేదు. రాజకీయరంగంలో శ్రీ ఏ. సి. ఆశయాలు వున్నతమైనవి. అట్టి ఆశయాదర్శాల సాధనకు అయన గాఢంగానే కృషిచేసారు. ఐతే పేది విడిపుంపే ఎదురీదడం అయనకు ఆనందం. కావాలనుకున్నామార్కుకోలేనంతగా అయనలో యీతత్వం, జీర్ణించుకొనిపోయింది. ....అయన యీతిరుగుదాటుతత్వం, నిర్మొగమాటంగా విమర్శించే అలవాటు రాష్ట్రస్థాయిలో వుపకరించలేదు. ప్రజల అండదండలు, ప్రదేశ్‌కాంగ్రెస్‌కమిటీలో అత్యధిక సంఖ్యాకుల అభిమానం అయనకు వున్నాయి. ఉంటేనేమి? పదవుల్లో వుంచడానికి యివేవీ చాలవుకదా! ఎ. సి. లో అత్యధిక సంఖ్యాకుల మద్దతు వున్నప్పటికీ మంత్రివదవి స్వీకరించిన కొన్నినెలల్లోనే అయన అధికారత్యాగం చేయవల్సివచ్చింది. కాంగ్రెస్ మంత్రిపర్గాల మనుగడ 'అంతఃపురమంతనాల'పై అధారపడివుంటుంది. ఏ కొద్దిమంది నాయకులో కూర్చొని ఏది ఎలా జరగాలో నిర్ణయిస్తారు.

"శ్రీ నుబ్బారెడ్డికి పుట్టుకతోనే అదృష్ట దేవత అస్సియిచ్చింది-వొక్కటి తప్ప. పట్టుమని ఐదేళ్ళుమంత్రిగావుండే అవకాశానికి మట్టుకు అయన నోచుకోలేదు. మంత్రి అయినప్పడల్లా ఏదో అవాంతరం వచ్చి పడుతూనేవుండేది. అదేమైనా శాపమేమో తెలియదు.

"ఇటీవల జనరల్ ఎన్నికలు జరిగాక అయన కొద్దో గొప్పో మారినట్టుగానే కనిపించారు. తిరుగుబాటుతత్వాన్ని అదువులో పెట్టుకొని రాజకీయ చాతుర్యాన్ని, నరళత్వాన్ని అలవరుచుకొన్నారు. ఇంకా కొంతకాలంవుంటే రాష్ట్రస్థాయిలో అయన ప్రముఖపాత్ర వహించేవారు. కాని విధి మరోలా నిర్ణయించింది...."

"డక్కన్ క్రానికల్"

ఇక వొకేవొక ఆంగ్ల దినపత్రిక ఎ. సి. గారి సంపాదకీయం ప్రాసింది. అది హైదరాబాదునుంచివచ్చే 'డక్కన్ క్రానికల్'. 'అంధ్రభూమి' ప్రాసిన సంపాదకీయానికి ఆంగ్లానువాదంగా కనపడినా, వొకటిరెండువాక్యాలు స్వతంత్రమైనవిగా వున్నాయి:

"Mr. A.C. SubbaReddy was a born non-conformist, to put it mildly. To be precise, he was a rebel, a quality that endeared him to many and at the same time frightened many... He had a sharp mind which was agile and alert. And he was not a bucolic either. But being warm-blooded and warm-hearted, he could not cultivate the great art of hiding his thoughts-which frailty deprived him of getting his desserts, which he undoubtedly deserved.

"Mr. Subba Reddy had a generous heart and loved humanity. His impulses were noble. He had great zest for life and there never was any trace of pettiness in him. A loyal friend and a worthy foe, he always wore his heart on his sleeves. He was a tall man literally and figuratively. Verily, he was cast in a giant mould and everyone loved him, cutting across party affiliations.

"Such a personality, most lovable, is no longer with us. Such type of persons, who are non-conformists and rebels take away some fine human values along with them, leaving us poorer in sprit..."

ఈ సంపాదకీయంపైన "Thought for the day" అనే శీర్షిక క్రింద "పేక్పీయరు" గారి 'కొటేషన్' కూడా ముద్రించింది ఆవ్యక్తిక.

"He has a heart as sound as a bell and his tongue is the clapper, for what his heart thinks his tongue speaks,"

బహుశా యీ వాక్యంకూడా ఎ. సి. కి నరిపోతుంది.

'క్రైమ్స్ ఆఫ్ ఇండియా' వ్యక్తిక సంపాదకీయం వ్రాయలేదుకాని, వొక్కమాట అన్నది: "Subba Reddy, Controversial figure in Andhra politics"

ఇక ఆంధ్ర వ్యాపార, ఆంధ్రపత్రికలు వ్యాయడానికేమో సంపాదకీయాలు వ్యాకాయి వి. సి. ని గూర్చి, కాని ఏం లాభం? వాటిల్లో ప్రైమాదిరిగా చెప్పుకోదగిన వాక్య వాక్యమైనాలేదు.

Journalists trade in words and expression – అని వొక నానుడి వుంది. వదాలవూరకే రావు. 'Clearness of thinking' వుండాలి. అంతేకాదు 'incisiveness of expression' కూడా వుండాలి. ఇవి వున్న వారే జర్నలిస్టులవుతారు. లేనివారుకాలేరు.

——

బి. యన్. రెడ్డి

(9 వ పేజీ కొరవ)

నేత్రంతో అదృశ్య సౌందర్యాన్ని అనుభవిస్తున్నామన్నమాట. దృశ్య సౌందర్యం కన్ను, అదృశ్య సౌందర్యం మిన్న గా హృదయానికి హత్తుకుంటుంది. మానవ రాగద్వేషాలకు, ఈ కళావిలువలే ఎక్కువగావనిచేస్తాయి. అది పెచ్చరిల్లడంకూడా కద్దు; లేదా నమసిపోవడంకద్దు. ఉన్నత సౌందర్యారాధనతో ఆధ్యాత్మిక, లేదా దివ్యానుభవాలను పొందగలం. వరమ నత్యాలను దర్శించగలం. కళ మనోభావాలను వ్యక్తీకరిస్తుంది. అది భగవద్రాజ్యంలో ప్రేమతో లయించినవుడు, మంది కళ అవుతుంది. నిజమైన కళను గుర్తించడానికి, అనుభూతిని పొందడానికి కావలసింది కళాహృదయం. స్వచ్ఛమైన మనో నేత్రం.

వీపాటి కళావిలువలకు సంబంధం లేకుండా భౌతికఆకర్షణలవల్ల సుఖనంతోషాలు కలుగుతాయి. అవి కేవలం ఐంద్రియకం. అవ్యజే కళాభిరుచుల అవసరం పీర్పడుతుంది. సాహిత్యం, చిత్ర కళ, శిల్పం అన్నీటూడా మనమస్తిష్కంలో మానవన్యభావాలకు కళాభియచుల్ని జత చేస్తాయి.

అందుకు ఈరోజుల్లో 'సినిమా' అపూర్వమైనది. ఇన్నిరకాల కళలు ఒకచోట నమీకరించడం మరొకచోట జరగదు. నిర్మాత, అతని బృందం, ఇలాటి కళాభినివేశంగలవారైతే, ప్రజాహృదయాలపై వారిముద్రలు ప్రస్ఫుటంగా ఉంటాయి చిత్రంలో బొమ్మ, ధ్వని, నటన, అన్నీ మంచికళాకారునిద్వారా, కళంకారీ తనంపొంది, ఒక కళాలంకారానికి మెరుగులుదిద్దుతారు.

మనస్తత్వం అనేది వ్యక్తిగతంగా సామూహికంగా ప్రభావంగలది. మానవ మనస్తత్వం ప్రభావం పరిసరాలపైన ఎలా పనిచేస్తుందో, పరిసరాల ప్రభావం వ్యక్తి మనస్తత్వంపై ఆలాగునే పనిచేస్తుంది. వాటిపై, రాజకీయ, సామాజిక, ఆర్థిక, నైతిక విలువల ప్రభావాలుంటాయి. మారే కాలాన్నిబట్టి అవి మారుతుంటాయి.

ఒకనాడు పురాణ ప్రసిద్ధుల స్థాయికి రావడమేయువతరంవారి లక్ష్యం. అభినవ భీముల, అభినవార్జునుల, సీతలు, సావిత్రులు కావాలని ఉర్రూతలు ఉవ్విళ్లూరడం మనకుతెలుసు వారు విన్నకథల, వారి కథల ప్రభావం అలా పడిపోసేది ఆరోజుల్లో. అనాటి పురాణ నాటకాలు అలాగే ప్రభావంచూపేవి.

తర్వాతకాలంలో యువతరందృష్టి దేశ నాయకులపై, విప్లవకారులపై పడ్డది. తిలక్, గాంధి, నెహ్రూల ప్రభావం అది. స్వాతంత్రం వచ్చేవరకు ఆ ప్రభావం దొడ్డగానే వున్నది.

ఈనాడు సినిమాలుచూచే యువతీయువకుల లక్ష్యం, తన అరాధ్య సినిమా తార అంతటి ప్రఖ్యాతి పొందడం. మన నటీనటుల పేర్లు చెప్పకుండా,వారినిఅనుకరిస్తూ, అరాధిస్తూ వుంటారు. సినిమాప్రేక్షకులు కొన్ని దురలవాట్లు వేనుకుంటున్నారనే చెప్పారి.

సినిమానిర్మాతలునమాంబంలోనివారే. నమాజాభివృద్ధి, సంతోషానికి వారి కృషి 'సినిమా' అనే బంధైన ప్రక్రియ వారి చేతుల్లో వున్నది. కనుక వారిప్రభావం, ప్రేక్షకులపై ఎలావున్నదీ అనే విచికిత్స ఎప్పుడూ అవసరం. కేవలం డబ్బు సంపాదనే లక్ష్యంకాక, విలువలకు నిర్మాతలు ప్రాధాన్యంయిస్తే, వారు ఎంతోమేలు చేయగలరు.

నమాజాన్ని ఎవరూ విస్మరించలేరు. కళలు, సాహిత్యం మానవాళిని మార్చుతాయి. ప్రేక్షకులలో మార్పుకు ఈనాడు సినిమా బాగా పనికివస్తుంది. వయస్సులు స్థాయినిబట్టి వ్యభావాలుమారుతూంటాయి.

ఎక్కువగా ప్రేక్షకులను ఆకర్షించడం కోసం సినిమాలలో అదనపు ఆకర్షణ అవసరం అవుతున్నది. నటీనటుల విలువలను బట్టి ఈగ్లామర్ పెరుగుతోంది. ప్రజలంతా ఆరాధించే ఈనటులు, హీరోల స్థాయికి పెరిగారు. ఈ నటీనటుల ప్రతికదలిక, తెరపైన, వెనక, అభిమానులకు ఆకర్షణలౌతున్నాయి. నటీనటులేకాదు, వారిమాట, పలుకు, అలంకారం, సంగీతం స్వభావం అన్నీ ప్రేక్షకుల మనసులపై హత్తుకుంటున్నాయి. ఇది అనారోగ్యకరం. దానివలన నిర్మాత తనకార్యతను నెరవేర్చలేక భంగపడుతున్నాడు.

యువతీయువకులు, వేషభాషలల్లో, నడకలో, నడవడికలో సినీ నటీనటుల్ని అనుకరించడందివరకులాలవారైపోతున్నది

——

ప్రశ్నోత్తరావళి

(9 వ పేజీ కొరవ)

పి. ప్రసాదరావు గూడూరు

ప్ర: స్త్రీజన్మ, తమిళ 'వూమాకై' అన్నారు.
జ: నిజమేనన్నాడు మహాకవి!

ఐచ్చయ్య యల్లాయపాళెం

ప్ర: అబ్బ! విజయనిర్మల ఎంత వర్ధనాలీ వీంకట. అమె వచ్చిన ప్రతి సినిమాకీ పోతున్నానుమరీ!
జ: ఆరోగ్యం బావున్నదిగదా! మీలాంటి అభిమానులు వుండబట్టే, అవకాశాలు ఇష్టే లక్షలు సంపాదిస్తున్నారు.

వెంకురెడ్డి కొమరిక

ప్ర: తెరపై ముద్దులగురించి చలువరి అభిప్రాయాలు చదివాం! అందులో మీ అభిప్రాయమేమిటో సెలవిస్తారా?
జ: ముద్దులువుంటే కాస్త మజాగా వుంటుంది కదండీ! మనలో మాట పెద్దగా అనకండి.

షికిందర్ హమీద్ బిట్రగుంట

ప్ర: దేవుడ్ని జయించాలంటే మానవుడు ఏం చేయాలి...?
జ: ఆ దేవుడిగారికి, అయిన భార్యాద్వారా లంచంయిచ్చి, మెప్పించాలి.

——

ఒంగోలులో ఒక్క ఓటు తేడాతో కాంగ్రెస్‌కే మెజారిటీవచ్చింది!

శ్రీ తాతా కన్నయ్య ఛైర్మన్ కాగల అవకాశం

మా ఒంగోలు విలేఖరి

ఒంగోలులో మేము చెప్పినట్లే, కాంగ్రెస్ స్వరమే గెలిచింది 24 స్థానాలలో కాంగ్రెస్ వర్గానికి 13 సీట్లు వచ్చాయి. శ్రీ తాతా కన్నయ్యగారు ఛైర్మన్ కావడం ఖాయమే అయిపోయింది.

ప్రత్యర్థుల ప్రెస్టేజ్ సీట్లనుకున్న 4, 8, 10, 19, 21 వార్డులను కాంగ్రెస్ గెల్చుకున్నది. కాంగ్రెస్ ప్రతిష్ఠాస్థానాలుగా తీసుకున్న 5, 20 వార్డులలో ప్రత్యర్థులు విజయం పొందారు. గతవారం మా సంచికలో 7, 8, 13, 14, 15, 19, 20 వార్డులకు సంబంధించి జరిగిన వూహాగానాలు తల్లక్రిందులైనాయి. ఎన్నికల్లో, ముఖ్యంగా మునిసిపల్ ఎన్నికల్లో, చివరి క్షణపు మార్పులు, అనూహిత పరిణామాలు ఎన్నో వుంటుంటాయి. అందువల్ల ఎంత తక్కెడపట్టుకొని చూచినా వూహాగానాలలో వ్యత్యాసాలు రాకతప్పదు.

ఓట్లు లెక్క పూర్తిఅయ్యే క్షణం వరకు కాంగ్రెస్ మెజారిటీ సంపాదించుకుంటుందనే నమ్మకంలేదు. శ్రీ సీతారామయ్య నాయుడుగారి వర్గమే బలం సంపాదించుకొని, వారే ఛైర్మన్ కాగలరనే సందిగ్ధ పరిస్థితి ఆఖరువార్డు లెక్కింపువరకు వుండినది. 21 వ వార్డు అయిన తర్వాత కాంగ్రెస్‌వాదులు గండంగడచినదనుకున్నారు

అయితే కాంగ్రెస్‌కు లభించిన ఈ అత్యల్ప మెజారిటీ ఛైర్మన్ ఎన్నికదాకా నిలుస్తుందా అని సందేహించేవారు లేకపోలేదు. ఈరోజుల్లో ఒకరిద్దరు అటుయిటు కప్పదాట్లు వేయడం అంత అసహజమైన, అసాధ్యమైన విషయం కాదుగదా అని అభిప్రాయపడేవారూ లేకపోలేదు. కాని కాంగ్రెస్‌లో చీలికలువచ్చే అవకాశాలు లేవని, కన్నయ్యగారి అభ్యర్థిత్వంపట్లకూడా ఏకాభిప్రాయ మున్నదని అంటున్నారు. 2 వ వార్డు నుండి ఏ వర్గానికి చెందకుండా ఎన్నికైన శ్రీ పులిపాక సత్యనారాయణ తాను కాంగ్రెస్ పక్షమే వహించగలనని చెప్పడాన్నిబట్టి, ఇంతవరకు కాంగ్రెస్‌బలం పెరిగే అవకాశమే కనబడుతున్న దనుకోవలసి వస్తుంది. రాబోయే పరిణామాలు ఏవిధంగా వుండబోతాయో ఎవరు చెప్పగలరు?

అయితే కాంగ్రెస్‌లోను, కాంగ్రెస్ ప్రత్యర్థులలోను ఒకతేడా కొట్టవచ్చినట్లు కనిపించింది. కాంగ్రెస్ వాదులలోవున్న సంఘటిత సమైక్యకృషి; ప్రత్యర్థినాయకులైన సీతారామయ్యనాయుడు, డాక్టరు నారాయణ, గోపాలశాస్త్రిగారలలో లోపించిందేమోననిపించింది. వీరిపక్షంగా చిత్తశుద్ధితోకూడిన ప్రయత్నం వుండివుంటే, కాంగ్రెస్ పరిస్థితి అప్పుడు ప్రశ్నార్థకమే అయివుండేది.

ఈసారి ఎన్నికలలో ధనం స్వేచ్ఛగా ప్రవహించిందని, డబ్బు ప్రాధాన్యం వహించిందని పట్టణమంతా అనుకుంటున్నారు. ఇంతడబ్బు (ఎవరు అంచనా వేశారోగాని, ఆరులక్షలు అయివుంటుందని వూహ) ఏఎన్నికకు కాలేదనికూడా అనుకొంటున్నారు. అయితే కొన్నివార్డులలో వ్యక్తిత్వమే ప్రాముఖ్యం వహించిన సందర్భాలూ లేకపోలేదు. ఏదిఎట్లయినా ఎన్నికలుమాత్రం ప్రశాంతంగా జరిగాయి. శాంతిభద్రతల రక్షణవిషయంలో ఎస్.ఐ. శ్రీ బి. వెంకటేశ్వరరావు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.

ఇక వివిధవార్డులలో ఒక్కొక్కఅభ్యర్థికి వచ్చిన ఓట్లవివరం దిగువయిస్తున్నాము. ప్రతివార్డులోనిమొదటి అభ్యర్థి విజయుడుగా ప్రకటించబడినవారని గమనించగోరెదము.

1	
ఆదపా జోగయ్య	622
మన్నేపల్లి కోటేశ్వరరావు	165
2	
పులిపాక సత్యనారాయణ	446
ఆదిపూడి వెంకటసుబ్బారావు	331
గంద్రకోట శేషయ్య	4
3	
కొత్తపల్లి వెంకటనరసింహారావు	277
దావిలాల హరిప్రసాదరావు	270
నందిగామ రామకోటేశ్వరరావు	214
4	
వేమూరు లక్ష్మణరావు	364
స్వర్ణ కోటీశ్వరరావు	305
మలిశెట్టి కృష్ణయ్య	60

వేమూరు లక్ష్మణరావు టవున్ కాంగ్రెస్ కార్యదర్శి.

5	
వేమూరు శ్రీరాములు	512
శిఖాకొల్లి శివరామగుప్త	464
బ్రహ్మం వెంకటేశ్వర్లు	3

—కొరవ 12వ పేజీలో

ఈవారం విశేషాలు

(2 వ పేజీ కొరవ)

పోవడం ఘోరం అంటూ హైకోర్టులో రిట్లు దాఖలుచేశారు, సీట్లురాని 26 మంది విద్యార్థులు. హైకోర్టు ఈ రిట్లనైతే త్రోసివేసిందికాని, వీళ్ళను మళ్ళీ ప్రత్యేకంగా ఇంటర్వ్యూ జరిపి- మళ్ళీ సెలక్షన్ జరపమని వొక ఆదేశం యిచ్చింది.

ఇంటర్వ్యూల పేరుతో మార్కులు తక్కువవచ్చినా, పలుకుబడి కలిగినవారికి సీట్లిచ్చే తతంగాన్నే మద్రాసు డి. ఎం. కె. ప్రభుత్వం కొనసాగించింది, వివాదాలకు ఆస్పదాలకు తావిచ్చింది. ఇంటర్వ్యూలో ఎవరెవరికి ఎన్నెన్ని మార్కులొచ్చాయో చూపమంటే- ఆ మార్కులలిస్టు అంతా మరుక్షణమే కాల్చేశాం- అన్నారు ప్రభుత్వంవారు. ఈ కాల్చేసేపద్ధతి మేము కొత్తగా కనిపెట్టిందికాదు; కాంగ్రెస్ ప్రభుత్వహయాంనుంచే యిట్లా జరుగుతూ వచ్చింది, మేమూ అట్లనే చేశాం- అన్నారు.

ఏమైతేనేం ఇప్పుడు మళ్ళీ సెలక్షన్ జరిపించమని కోర్టు ఆదేశం కాబట్టి- కాస్తయినా న్యాయం జరుగుతుందో లేక పాతవారికే యిచ్చినట్లుగా చూపుతారో వేచిచూడాలి.

ఈ దౌర్భాగ్యపు ఇంటర్వ్యూల తతంగానికి స్వస్తిచెప్పి, మార్కుల్నిబట్టి సీట్లిచ్చే శుభ్రమైన పద్ధతిని ప్రవేశపెట్టకూడదా? కనీసం డి. ఎం. కె. వారి హయాంలోనైనా యీ సత్సంప్రదాయం రాకూడదా?

* * *

కేరళ ఇంజనీర్లు 'లబోదిబో'మని మొత్తుకుంటున్నారు. రెండు సూపరింటెండెంట్ ఇంజనీరింగ్ పోస్టులు, ఇరవైఅయిదు ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ల పోస్టులు రద్దుచేసివేస్తూ కేరళ ప్రభుత్వం హుకుం జారీచేసి పారేసింది.

రాష్ట్రవ్యాప్తంగా అక్కడి ఇంజనీర్లు యీ తైరోజుల్నుండీ పని నిలుపుదలసమ్మె చేస్తున్నారు. 10 మంది ఇంజనీర్లు సెక్రటేరియేట్ ముందు ఐదురోజులనుండీ నిరాహారదీక్ష చేస్తున్నారు. ఈగొడవ యింకెంత కాలం కొనసాగాలి?

* * *

ప్రతిరాష్ట్రంలోకీ వొక్కొక్క పెద్ద నాయకుణ్ణి పంపి, వొక్కొక్కరాష్ట్రంలో కాంగ్రెస్ వ్యవహారాలెట్లుండేది తెల్పుతూ, మెరుగుపరిచేదానికి నిర్మాణాత్మక సూచనలతో వొక రిపోర్టు పంపిది పంపాలని కామరాజ్-ప్రధాని ఇందిరమ్మగార్లు కలిసి వొక పథకం ప్రవేశపెట్టారు. ఇందులో భాగంగానే ఉత్తరప్రదేశ్‌కు సంజీవయ్య, పశ్చిమ బెంగాల్‌కు శ్రీ నందాగారలు వెళ్ళారు. దీనికి అదిలోనే నంది కొట్టినట్లుంది. అతుల్యఘోష్‌గారి పెత్తనం క్రింద అంకితండాలంగా తయారై పతనావస్థలోవున్న పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ సంఘాన్ని రద్దుచేసిపారేసి, ఒక 'అడ్‌హాక్ సంఘాన్ని' ఏర్పరచి కొత్తవారికి స్థానం కల్పిస్తేతప్ప పశ్చిమ బెంగాల్‌కు మోక్షంలేదని, అది చేయకపోతే అక్కడి పరిస్థితి చక్కబడదని గట్టిగా, నిర్దుష్టంగా శ్రీ నందా రిపోర్టిచ్చారు.

అతుల్యఘోష్ అంతటివాణ్ణికాదని, అక్కడి కాంగ్రెస్‌లో యింతటి మౌలికమైనమార్పులు చేయుదానికి అ.భా. కాంగ్రెసుకు దమ్ములున్నాయా? అందువల్లనే, నందాగారి రిపోర్టును బుట్టదాఖలుచేయాలని చూస్తున్నారు కాంగ్రెస్ అగ్రనాయకులు!

* * *

పరిస్థితి యిట్లావుంటే - రాజస్థాన్ కాంగ్రెస్ వ్యవహారాలను చక్కపర్చడానికై శ్రీ అతుల్యఘోష్‌ను పంపాలని లోగడ హైకమాండ్‌చేసిన నిర్ణయాన్ని రద్దుచేసిపారేయాలని; ఆయన స్థానే మరొకర్ని పంపాలని పార్లమెంటు కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ శాంతిలాల్ కొఠారి వొక ప్రకటన జారీచేశాడు. నందాగారి తీర్పుదృష్ట్యా అ. భా. కాంగ్రెసు కోశాధికారి పదవికికూడా అతుల్యబాబు రాజీనామా యివ్వాలని కోరారు. అతుల్యని బదులుగా అందరికీ గౌరవపాత్రుడైన మరొక వ్యక్తిని రాజస్థాన్‌కు పంపడం కనీసధర్మమన్నాడు.

కాంగ్రెస్‌కు అగ్నిపరీక్ష ప్రారంభమైంది. ఎటునుంచి నరుక్కొస్తే కాంగ్రెస్ బాగుపడుతుందో మరి!

* * *

గోరఖ్‌పూర్ దగ్గర - చచ్చినవార్ని పూడ్చిపెట్టేదానికోసంగావుండే శ్మశానస్థలం విషయమై రెండు మతాలవారి మధ్య ఘర్షణలుజరిగి, కొట్లాటల్లో 13 మంది చచ్చారు. గోరఖ్‌పూర్‌దగ్గర వొకవూర్లో ఒక మతంవారు ఆ శ్మశానభూమికి వొక శవాన్ని తీసుకొని పోతుంటే- ఇంకోమతం వారు ఆ భూమిని శ్మశానంగా వాడుకోదానికి వీలులేదని అడ్డగించగా రెండుతాపుల వారిమధ్య జరిగిన కొట్లాటల్లో 13 మంది చచ్చారు. మరో ఐదుమంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆగ్రామం పోలీస్ బందోబస్తులో పకడ్బందీగా వుందట! మనది మతాతీత రాజ్యంగదా!

ఇల్లు అమ్మబడును

నెల్లూరు దండువారి వీధిలో నినాలాఖా డోరు నెం 201 రు గల మిద్దె యిల్లు (ప్రస్తుతం అదిలను దశరథరామరెడ్డిగారు కాపురం వున్నారు) విక్రయించదలచివున్నామగనుక వలయువారు నాతో కలసి మాట్లాడగోరుచున్నాను.

ఆనూరి సీతాలక్ష్మి,
గవర్నమెంటు అనువతికోస్టు,
మూలపేట – నెల్లూరు.

అల్లూరు గ్రామపంచాయతీ

టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా, అల్లూరు గ్రామపంచాయతీకి యీ దిగువ వహరించిన పని చెయుటకు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని లేక వారి అనుమతిపొందినవారిచేగాని 10–10–67 తేది మంగళవారము ఉదయము 11 గంటలవరకు అల్లూరు గ్రామపంచాయతీ ఆఫీసులో సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు హాజరైన టెండరుదారుల సముఖమున ఉదయం 11–30 గంటలకు తెరువబడును. ధరావత్తు చెల్లించని టెండర్లు మరియు సకాలములో రాని టెండర్లు తీసుకొనుటకు నిరాకరింపబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

1. పనివివరం: అల్లూరుపేట బస్టాండులో ప్రయాణీకుల విశ్రాంతిశాలకు రిపేరు చేయుట. ఎస్టిమేటు మొత్తము రూ. 5000 ధరావత్తు రూ 250 లు.

–పి. రాధాకృష్ణమూర్తి బి. ఏ.,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

రామచంద్రపురం

ప్రిన్సిపల్ డి॥ ము॥ కోర్టులో

Kakinada D. M. C. File
O. S. 228 of 65 E. P. 298 of 66

పాటునడి వీరాజు —వాది.
సాపిరెడ్డి సూర్యారావు —ప్రతివాది.

సేల్ పబ్లికేషన్: పై నెంబరు డిక్రీ ప్రకారం వాదికి రావలసిన సొమ్ము లు రాబట్టుకొనుటకుగాను ప్రతివాది తాలూకు తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా దాక్షారామ సబ్ డి॥ చేరిన ఎర పోలేవరం గ్రామం తాలూకు ఆర్. ఎస్. నె 35/18 రు పూరా య 0–05 టున్ను ఆర్. యస్ నె 35/19 రు పూరా నాల్లు సెంట్లు (0–04 టు) వెరశి య 0–09 టు భూమి అందలి నానావిధ ఫలవృక్షములు సహా పైకోర్టువారివల్ల 7–11–67 తేదీ వుదయం 10–30 గంటల లగాయతు వేలం వేయబడును.

—కె వి. రామచంద్రమూర్తి,
వాది అడ్వకేటు.

నెల్లూరు

ప్రిన్సిపల్ డి॥ ము॥ కోర్టులో

RCP 132 of 1966

పటాన్ గౌస్‌ఖాన్ —పిటీషనరు.
1. సి. హైదర్‌వాలి, 2. సయ్యదు ఖాదరు భాషా — రెస్పాండెంట్లు.

పై నెంబరున పిటీషనరు దాఖలుచేసిన ఎవిక్షన్ పిటీషన్ మొదటి రెస్పాండెంటుకు నోటీసు నిమిత్తము 30–9–67 తేదికి వాయిదా వేయబడివున్నది. సదరు వాయిదాకు మొదటి రెస్పాండెంటు కోర్టుకోహాజరై తన వాదమును తెలుపుకొనవచ్చును. లేనియెడల లేనువారి పరోక్షమందు తీర్మానించబడును.

—కె వి. సుబ్బారావు,
వాది అడ్వకేటు.

ఇండ్లప్లాట్లు అమ్మబడును

నెల్లూరు రామమూర్తి నగరులో అను. రంగారెడ్డిగారి ప్లాటుకు అనుకొని దక్షిణంగా 52 అంకణముల ప్లాటు ఒకటి, పి. సి. నగరులో 43 అంకణముల ప్లాటు ఒకటిన్ని అమ్మబడును. వివరములు:

బి. సుబ్బరామయ్య,
2-2-1107 అంబర్ పేట (పోష్టు)
హైదరాబాదు–13.

FOR SALE

A well maintained
Ferguson TEF model
Diesel Tractor

For details Please Contact:
KELAGUR ESTATE,
JAVALLI POST,
Chickmangalur Dt.
(Mysore State).

తాళాలు పోయాయి

గూడలినుండి కొత్తపాళెం బస్సులో చెందోడువద్దదిగి బాలిరెడ్డిపాళెం బస్సులో కోటకు వస్తుండగా తాళపుగుత్తి ఎచ్చటనో పోయింది. దొరికినవారు దయచేసి తెలిపితే వచ్చి తెచ్చుకుంటాము. లేదా పంపితే మరీ సంతోషము.

పరిది రెడ్డి దశరథరామరెడ్డి,
స్పెషలాఫీసరు,
రూరల్ బ్యాంకు – కోట,
నెల్లూరుజిల్లా.

నమ్మకానికి నాగరికతకు

★

గుండాల
వెంకటసుబ్బారెడ్డి & సన్సు
నగల వర్తకులు
చిన్నబజారు – నెల్లూరు.

పసిరికలు - - కామెర్లు

భయపడవసిలేదు

•

డాక్టరు సి. రామయ్యంగారు.
రంగనాయకులపేట—నెల్లూరు.

కావలి సబ్‌కోర్టులో

స్మాలు నె 42/1967 రు

కరపది కృష్ణయ్య, కందుకూరు —వాది.
5 మాచవరం దమయంతమ్మ, మాచవరం, కందుకూరు తాలూకా —ప్రతివాది.

వాదిపేరటకి లేటు మాచవరం మల్లారామయ్య వ్రాయించియిచ్చిన ప్రాంసరీ నోటునుబట్టి సివదైకాలపైన రూ. 674–11 లకు దావా తేబడినందున ఎస్. ఎస్. పిటీషన్‌మీద నోటీసుకు 25–10–67 తేదికి వాయిదా వేసివున్నారు. వాయిదారోజు 10 గంటలకు 5 ప్రతివాది కోర్టుకుహాజరై తన జుగల ఆక్షేపణలను తెలుపుకొనుయెడల అమె పరోక్షమందు విచారించి తీర్మానం చేయబడును.

—యం. వెంకటనారాయణయ్య,
వాది ప్లీడరు.

గూడూరులో నాలుగువర్గాలు

ఛేర్మ్‌ది చిక్కులేదు— వైస్‌ఛేర్మ్‌దే పేచీ!

గూడూరు వలికాల ప్రకటనానంతరం కౌన్సిల్‌లో అయావర్గాల బలాబలాలు ఈ విధంగా వున్నట్లు పరిశీలకులు విశదీకరిస్తున్నారు.

పొన్నలూరు కోటారెడ్డి వర్గం—	8
ఎన్. వి. కె.—	6
సిద్దయ్యనాయుడు—	6
వాకాటి రమణారెడ్డి—	3
కె. కమ్యూనిస్టు —	1
స్వతంత్రుడు —	1

అంటే వర్గాలుగా నాలుగువుంటాయి. ఇందులో కోటారెడ్డి, ఎన్. వి. కె. ఒకేవర్గం



గూడూరు కౌన్సిలర్‌గా ఎన్నికైన న్యాయవాది శ్రీ వాకాటి సుబ్బరామరెడ్డి

క్రింద భావించాలి; అంతరంగికరంగాదూస్తే రెండవుతాయి. అలెక్క కొస్తే వాకాటి రమణారెడ్డివర్గంకూడా సైకిల్ గుర్తుతోనే పోటీజేసి గెల్చింది; అందువల్ల ఇదీ అందులోని అంతర్భాగమే. ఇంతకు సిద్దయ్యనాయుడుగారి వర్గమే వ్రత్యేకమైంది. ఇవన్నీ ఐమూలా ఛేర్మెన్ ఎన్నికవరకు ఒకే వర్గంగా వ్యవహరించవచ్చునని; వైస్‌ఛేర్మెన్ ఎన్నికవచ్చేవరకు ఈనాలుగు వర్గాలు రెండుగా చీలిపోవచ్చునని రాజకీయజ్ఞులూహ. ఎవరెవరు ఏకమవుతారో అప్పుడే చెప్పలేము.

ఎన్. వి. కె. కు నంబంధించినంత వరకు వైస్ ఛేర్మెన్ అభ్యర్థి, వారితమ్ముడు వెంకట్రామరెడ్డిగారే. అందులో నందేహం లేదు. అయితే వారి అభ్యర్థిత్వానికి కోటారెడ్డిగారు ఎంతవరకు నుముఖులో మనకు తెలియదుగాని; సిద్దయ్యనాయుడుగారు మాత్రం వ్యతిరేకి. వాకాటి రమణారెడ్డి అవదనికి తానూ ఒక అభ్యర్థికాబట్టి, వైస్ ఛేర్మెన్ ఎన్నికలో ఎన్. వి. కె. వర్గంలో కలసివుండడమంటూ జరగదు. అందువల్ల సాధారణంగా కలిస్తే సిద్దయ్యనాయుడు—రమణారెడ్డివర్గాలే కలిసేదానికి అవకాశం. కాని సిద్దయ్యనాయుడుగారి వర్గంలో వైస్ ఛేర్మన్ పదవిని వాంఛించేవాడులేరా? వుంటే ఏమిచేస్తారు? అనే ప్రశ్నలున్నవి. కమ్యూనిస్టు సభ్యుడు, స్వతంత్రుడు ఎటు మొగ్గుతారోమరి! రెండువర్గామధ్య కీలక స్థానంలోవుండేవాళ్ళు వీరిద్దరు. అందువల్ల వీరికి మంచి గిరాకీవుండబోతుంది.

అయావర్గాలకుచెందిన అభ్యర్థులు వీరు:

కోటారెడ్డి: కోటా రెడ్డి, కాటిపర్తి శేషయ్య, మాగుంట రంగారెడ్డి.

ఎన్. వి. కె: వల్లంరెడ్డి రత్నమ్మ, గుండాల కృష్ణయ్య, పోకల వేణయ్యనాయుడు, సిద్దారెడ్డి వెంకట్రామరెడ్డి, తిక్కవరపు శివరామరెడ్డి, చిలకల అడివయ్య.

సిద్దయ్యనాయుడువర్గం: కామ్మన రాఘవయ్య, కాటంరెడ్డి కృష్ణవేణమ్మ, నెల్లటూరు గౌన్‌మొహిద్దీన్, కోడూరు సుందరరామరెడ్డి, వాకాటి సుబ్బరామరెడ్డి, డి. వి. కృష్ణయ్య.

వాకాటిరమణారెడ్డివర్గం: రమణారెడ్డి, పోలిపాటి మస్తానయ్య, వాకాటి చానకి రామరెడ్డి.

కె. కమ్యూనిస్టు; బోగి మస్తానయ్య. (11 వ వార్డు రిజర్వుడు).

స్వతంత్రుడు: షేక్ గౌస్ బాషా (11 వ వార్డు).

—కొరవ 7వ పేజీలో

మరో గొప్ప అవకాశము!! ఈ తరుణం వ్రయిజు మిదేకావచ్చు!!

—: జిల్లా ప్రభుత్వ అనుమతిపొందిన "ధర్మనిధి" లాటరీలు :—

కె. సి. చారిటీస్ ఫండ్ లాటరీ డ్రా తేది 29–10–67

టిక్కెట్టు చందా రూ. 1/- :: 14 టిక్కెట్లు (ఫారం) రూ. 10/- మాత్రమే!

మొదటిప్రైజు రూ 1,15,000 లు; 2 వ ప్రైజు రూ 28,000 లు; 3 వ ప్రైజు రూ. 10,000 మరియు కనిసము రూ 20 వరకు వివిధతరగతులు ప్రైజులుగలవు.

టిక్కెట్లుపొందుటకు ఆఖరు తేది 14–10–67 వరకు పొడిగించబడినది.

బారాబతి రాఫిల్ 'డ్రా' తేది : 10–12–67

టిక్కెట్టు చందా రూ 1/- :: 15 టిక్కెట్లు (ఫారం) రూ. 10/- మాత్రమే!

మొదటి ప్రైజు రూ. 1,10,000; 2-వ ప్రైజు రూ. 27 500; 3-వ ప్రైజు రూ. 13,750; మరియు కనిసము రూ. 22 వరకు యితరప్రైజులు గలవు.

పోస్టుద్వారా టిక్కెట్లు పొందగోరువారు పేరు, విలాసములతో మణియార్డరు యీ దిగువ అడ్రసుకు పంపుడు. వెంటనే టిక్కెట్లు పొందగలరు.

—: వివరములకు అథరైజ్డ్ డిస్ట్రిబ్యూటరు :—

N. V. అచారి "శ్రీనివాస్ట్రస్ట్"

టౌనహాలు ఎదుట – ట్రంకురోడ్డు – నెల్లూరు (ఆంధ్ర).



ప్రధాని స్వర్గీయ లాల్‌బహదూర్‌శాస్త్రికి శ్రీశైలం ప్రాజెక్టు నమూనాను చూపి వివరీకరిస్తున్న ఏ. సి.

ఒంగోలు ఎన్నికల ఫలితాలు

(11 వ పేజీ కొరవ)

6

తాతా కన్నయ్య	506
నలిదేశి తులమంద	67
బొన్నలగడ్డ వెంకటకృష్ణమూర్తి	39
మన్నం నరసింహం	2
బిడిగుడ్ల కన్నారావు	1
వేమూరి శ్రీరాములు	1

ప్రత్యర్థులందరికి డిపాజిట్ పోయింది!

7

కొణిజేటి శ్రీమన్నారాయణ	420
,, వీరరాఘవయ్య	268
వెలంపల్లి కోదండరామయ్య	10
నల్లమల్లి శ్రీరంగనాయకులు	4

8

ఉదయగిరి సీతారామాచార్యులు	319
చుండూరి వెంకట్రాద్రి	244
పెట్లూరి వెంకటనత్యనారాయణ	169
తాతా కోదేశ్వరరావు	129
ముత్యాల రామయ్య	4

9

బొమ్మిశెట్టి కన్నయ్య	451
నల్లమల్లి శ్రీరంగనాయకులు	203
వద్దిపులును వెంకటేశ్వర్లు	9
త్రివురం కోటయ్య	8
గుర్రం రామయ్య	7

10

అబీద్ మొహిద్దీన్	492
షేక్ మహబూబ్	441

11

జనరల్

యిందేటి వెంకటేశ్వర్లు	1087
వూరిమిట్ట బంగారు	711
షేక్ జబ్బారు	10
మారెళ్ల పెదవెంకటేశ్వర్లు	10

రిజర్వుడు

డాక్టరు ఆర్. వి. జారబ్	1164
సింగరాజు సుబ్బరామమ్మ	652

12

శృంగారవు సీతారామయ్యనాయుడు	397
చదలవాడ అంజనేయులు	236
తాజుల వెంకటస్వామి	4

13

కాటగడ్డ కోటయ్య	419
బొలినేని లక్ష్మినారాయణ	380
పి. వెంకటరావు	5
కె. భాస్కరరావు	2

14

జనరల్

అలూరి లింగయ్య	346
దుండాల రామయ్య	184
కొణిజేటి పాండురంగారావు	27
పి. యల్లమంద	8

రిజర్వుడు

ఎన్. జీవరత్నం	395
శేళ్ల సుగుణమ్మ	85
కావలి వద్మావతి	51
బొమ్మరాజు అన్నపూర్ణమ్మ	28

15

కాశి వెంకోటి	391
పాశెంకోట చలవతిరావు	354
బ్రహ్మానందరావు	2

16

మహమ్మద్ జానీసాహెబ్	711
కటారి వెంకటకృష్ణరావు	319
ఎన్. ఎం. బాషా	1

17

దావలి వెంకటస్వామి	648
మిరియాల కొండయ్య	74
రామిశెట్టి గోవిందరాజులు	2

18

మన్నల రాములు	582
తూములూరి సుబ్బయ్య	341
మైరాల క్రిష్టవర్	109

—కొరవ 7 వ పేజీలో

నెల్లూరు 14–వ వార్డు ఓటర్లకు నా కృతజ్ఞతలు



నెల్లూరు 14 వార్డు ఓటరుమహాశయులు తమ అమూల్యమైన ఓటిచ్చి నెల్లూరు మునిసిపాలిటీకి తమ ప్రతినిధిగా నన్ను ఎన్నుకొన్నందుకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను.

డాక్టరు జె. ఈశ్వరయ్య,

బృందావనం – నెల్లూరు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)